5,406 వార్డులు.. 5,476 పోలింగ్ కేంద్రాలు

తుది జాబితా విడుదల చేసిన అధికారులు

సత్తెనపల్లి, రఘురామ్‌నగర్, న్యూస్‌టుడే: జిల్లాలోని 525 గ్రామ పంచాయతీల్లో 5,406 వార్డులకు ఎన్నికల నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆగస్టు 23న 522 పంచాయతీల్లో ఎన్నిక నిర్వహణకు పోలింగ్ కేంద్రాల జాబితాలను ప్రచురించారు. వాటిపై అభ్యంతరాలు స్వీకరించారు. కొత్తగా నాదెండ్ల మండలం గణపవరం, చిలకలూరిపేట మండలం పసుమర్రు, మానుకొండవారిపాలెం పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు అడ్డంకులు తొలగడంతో వాటికి సంబంధించి కసరత్తు పూర్తిచేశారు. మొత్తం 525 పంచాయతీల్లో 5,406 వార్డులు ఉండగా 5,476 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. 24 మండలాల్లో వార్డుకు ఒకటి చొప్పున పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. 650 మంది కంటే ఓటర్లు మించడంతో అమరావతి మండలంలోని 20 పంచాయతీల పరిధిలో 216 వార్డులకు 232, కారంపూడి మండలంలోని 15 పంచాయతీల్లో 158 వార్డులకు 174, నాదెండ్లలోని 15 పంచాయతీల్లో 172 వార్డులకు 192, రెంటచింతల మండలంలోని 11 పంచాయతీల పరిధిలో 132 వార్డులకు 150 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఆమోదంతో తుది పోలింగ్ కేంద్రాల జాబితాలను అన్ని మండలాల్లో సోమవారం ప్రదర్శించారు.

సత్తెనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రదర్శిస్తున్న అధికారులు

ఎన్నికకు ఏర్పాట్లు పూర్తయిన	
పంచాయతీలు	525
వాటి పరిధిలో పురుష ఓటర్లు	6,22,504
మహిళా ఓటర్లు	6,44,485
ఇతరులు	100
మొత్తం	12,67,089

ఓటు హక్కు కల్పించండి సర్

కొత్తగా 26,314 మంది దరఖాస్తు

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన అధికారులు

సత్తెనపల్లి, మాచర్ల, గురజాల, న్యూస్‌టుడే: ఓటు హక్కు కోసం జిల్లాలో 26,314 మంది దరఖాస్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొత్తగా ఓటు కోసం 18 ఏళ్లు నిండిన యువత ఉత్సాహం చూపారు. వినుకొండ, పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో ఎక్కువ మంది స్పందించారు. అలానే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)లో కీలక క్రతువు ముగిసింది. సెప్టెంబరు 30న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించిన తర్వాత.. ఓటరు చేర్పులు, తొలగింపు, వివరాల సవరణల ఫారాలు స్వీకరించేందుకు ఆగస్టు 30 వరకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఆదేశించిన ప్రకారం మ్యాపింగ్ అవ్వని, వివరాలు తప్పుగా ఉన్న ఓటర్లకు నోటీసులు అందజేసి ఓటు నిలుపుకొనేందుకు సరైన ఆధారాలు సమర్పించాలని కోరింది. జిల్లావ్యాప్తంగా పలువురు సర్ నోటీసులకు స్పందించి సరైన ఆధారాలు చూపి తమ ఓటు నిలుపుకున్నారు. ఓటు కోసం దాఖలైన ఫారం-6లను అధికారులు విచారించి అర్హులకు కల్పించనున్నారు. అక్టోబరు 3న తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నారు.

1,15,477 ఓట్లు నిలిచాయి

అర్హుల ఓటు ఒక్కటీ తొలగించకూడదని క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. దీంతో నోటీసులు జారీ చేసిన ఓటర్ల నుంచి సరైన ఆధారాలు తీసుకుని ఓటు నిలిపేందుకు సహాయ ఎన్నికల అధికారులు కృషి చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఓటర్లను చైతన్యవంతుల్ని చేయడంతో ఎక్కువ మంది స్పందించి సరైన ఆధారాలు సమర్పించి తమ ఓటు నిలుపుకున్నారు. జిల్లాలో 2,51,869 మందికి నోటీసులు అందజేయగా.. సరైన ఆధారాలు సమర్పించి ఓటు నిలుపుకొన్న వారు 1,15,477 మంది ఉన్నారు. అలానే నూతన ఓటరుగా చేరేందుకు 26,314, తొలగింపునకు 1,99,648, వివరాల సవరణ, చిరునామా మార్పులకు 26,255 దరఖాస్తులు వచ్చాయి.

దాఖలైన దరఖాస్తులు ఇలా..

నియోజకవర్గం	ఫారం-6	ఫారం-7	ఫారం-8
పెదకూరపాడు	4,967	23,256	3,815
చిలకలూరిపేట	3,311	28,722	4,081
నరసరావుపేట	3,096	37,949	4,537
సత్తెనపల్లి	3,977	20,756	3,966
వినుకొండ	5,261	25,602	3,552
గురజాల	3,252	34,573	3,933
మాచర్ల	2,450	28,790	2,371

ఈనాడు పల్నాడు
మంగళవారం సెప్టెంబరు 1, 2026

జిల్లా దేవాదాయశాఖ అధికారికి ఛార్జిమెమోలు

ఈనాడు, అమరావతి

నిబంధనలు అతిక్రమించి ఉద్యోగులకు పీఆర్‌సీ వర్తింపజేసినందుకు పల్నాడు జిల్లా దేవాదాయశాఖ అధికారి అమ్మిశెట్టి వెంకట శ్రీనివాస్‌కు నాలుగు ఛార్జిమెమోలు జారీచేస్తూ కమిషనర్ ఉత్తర్వులిచ్చారు. వీటిని అందుకున్న 15 రోజుల్లో లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని, లేదంటే ఖాతాలో ఉన్న రికార్డుల సమాచారం ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అర్హత లేని వారికి పీఆర్‌సీ వర్తింపజేశారని ఆగస్టు 19న 'ఈనాడు'లో 'పెంచుకో.. పంచుకో' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన కమిషనర్ గుంటూరులోని ఉప కమిషనర్‌ను విచారణ చేసి నివేదిక ఇవ్వాలని కోరారు. ఉప కమిషనర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఆగస్టు 29న పల్నాడు జిల్లా దేవాదాయశాఖ అధికారికి నాలుగు ఛార్జిమెమోలు ఇచ్చారు.

ఈనాడు స్పందన

❖ కమిషనర్ నుంచి ముందస్తు అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నలుగురు జూనియర్ సహాయకులకు పీఆర్‌సీ 2022, ఇద్దరు జూనియర్ సహాయకులు, ఒక అటెండర్‌కు పీఆర్‌సీ 2015ను వర్తింపజేశారు.

❖ పల్నాడు జిల్లా దేవాదాయ అధికారి హోదాలో నిబంధనలు ఉల్లంఘించి ఇచ్చిన పీఆర్‌సీ ఉత్తర్వులను గోప్యంగా ఉంచారు. ఈ విషయం పత్రికలో రావడంతో దేవాదాయశాఖకు చెడ్డపేరు వచ్చింది.

❖ సరైన పరిశీలన లేకుండానే సంబంధిత ఆలయాల కార్యనిర్వహణాధికారుల నివేదికల ఆధారంగా పీఆర్‌సీ అమలు ఉత్తర్వులు ఇచ్చారు.

❖ పల్నాడు జిల్లా దేవాదాయ అధికారి హోదాలో సర్క్యులర్లు, సూచనలు పాటించకుండా స్వతంత్ర నిర్ణయాలు తీసుకున్నారు. అధికార పరిధి లేకుండా వ్యక్తిగత హోదాలో పీఆర్‌సీని అమలు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

నాలుగేళ్ల కష్టం.. నిలువునా ఎండుతోంది

నూజెండ్ల, న్యూస్‌టుడే: ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవక ఈ ఏడాది పంటలు సాగవలేదు. అక్కడక్కడ వేసిన పైర్లు ఎండిపోతున్నాయి. తీవ్ర వర్షాభావంతో పండ్ల తోటలూ ఎండుముఖం పట్టాయి. దీంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. రూ.లక్షల్లో పెట్టుబడులు పెట్టి సాగు చేసిన నిమ్మ, బత్తాయి తోటలు కళ్లెదుటే ఎండిపోతుండటంతో ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో రైతులు ఉండిపోయారు. ఒక తడి నీరు ఇచ్చి చెట్లను బతికించుకుందామన్నా చెరువులు, కుంటలు సైతం అడుగంటాయి. బోర్లు వేసినా చుక్కనీరు రావడం లేదు. నాలుగేళ్లు కష్టపడి నిమ్మ తోటను పెంచి.. పంట చేతికొస్తుందని ఆశించిన కర్షకులకు నిరాశే మిగిలింది. గురపనాయుడుపాలెంలో రైతు ముప్పాళ్ల రాములు ఆరెకరాల్లో సాగు చేసిన నిమ్మ తోట ఎండిపోతుంటే రక్షించుకునే వీలులేక తీవ్ర వేదనకు గురవుతున్నారు. ఎకరాకు రూ.50 వేలకు పైగా ఖర్చు చేశానని, ఈ ఏడాది కాపు వస్తే పెట్టుబడి వస్తుందని భావించానని, కానీ నిలువునా ఎండిపోయిందని వాపోయారు.

జామాయిల్ తోటలూ.. వర్షాభావానికి తట్టుకొనే జామాయిల్ తోటలు సైతం ఎండిపోతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు సకాలంలో కురవక, పంటలు సాగవక ఏటా నష్టాలు చవిచూసిన రైతులు జామాయిల్, సుబాబుల్, సరుగుడు సాగు చేస్తే అవి కాస్త ఎండిపోవడంతో దిగాలు చెందుతున్నారు. మండలంలోని గురపనాయుడుపాలెం, ఉప్పలపాడు, కంభంపాడు, పమిడిపాడు, అప్పాపురం, రవ్వారం, రాముడుపాలెం, తలార్లపల్లె, గొల్లపాలెం తదితర గ్రామాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొని పండ్ల తోటలు ఎండుముఖం పడుతున్నాయి. ఆరుతడిగా ఒకసారి నీరిస్తే వాటిని రక్షించుకోగలుగుతామని రైతులంటున్నారు.

ఎండిపోతున్న నిమ్మతోట

సేవలకు సుస్తీ.. సీట్లకు కుస్తీ

ఆర్టీసీ ప్రయాణికుల నరకయాతన

> గంటల తరబడి బస్టాండ్లలో పడిగాపులు కాస్తున్నాం. బస్సు వస్తే ఎక్కలేని పరిస్థితి. సీట్లు దొరక్క వృద్ధులు, మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కనీసం గంటన్నర ఎదురుచూస్తే తప్ప బస్సు ఎక్కలేకపోతున్నాం. అధికారులకు ఈ పరిస్థితి కనిపించడం లేదా? రద్దీకి తగ్గట్టుగా బస్సుల సంఖ్య ఎందుకు పెంచడం లేదు?
>
> – గుంటూరు ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో పలువురు ప్రయాణికుల ఆగ్రహమిది

ఈనాడు – అమరావతి

ఉమ్మడి జిల్లాలో ఆర్టీసీ ప్రయాణం సామాన్యులకు నరకప్రాయంగా మారింది. భారీగా పెరిగిన రద్దీకి తగ్గట్టుగా బస్సుల్లేకపోవడంతో ప్రయాణికులు అష్టకష్టాలు పడుతున్నారు. గుంటూరు నుంచి బాపట్ల, చీరాల, తెనాలి, మాచర్ల, విజయవాడ వంటి ప్రధాన మార్గాల్లో ప్రయాణించాలంటేనే జనం బెంబేలెత్తిపోతున్నారు. ఆర్టీసీ అధికారుల ప్రణాళిక లోపం వారికి శాపంగా మారింది. జిల్లాలోని గుంటూరు-1, 2, తెనాలి, మంగళగిరి, పొన్నూరు డిపోల పరిధిలో ఉన్న బస్సులు కేవలం 371 (సొంతం 284, అద్దె 87). నిత్యం ప్రయాణిస్తున్నవారు 1.63 లక్షల మంది. ఒక్క ఎన్టీఆర్ బస్‌స్టేషన్ నుంచే ప్రతిరోజూ లక్ష మంది రాకపోకలు సాగిస్తున్నారు.

అరకొర సర్వీసులతో అవస్థలు

రణరంగమే... బస్‌స్టేషన్లలో ఉదయం, సాయంత్రం వేళల్లో పరిస్థితి దారుణంగా ఉంటోంది. కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యాసంస్థలకు వెళ్లే విద్యార్థులు, వ్యాపారులతో అవి కిక్కిరిసిపోతున్నాయి. పనులు ముగించుకుని వెళ్లే వారితో సాయంత్రం విపరీతమైన రద్దీ ఉంటోంది. బస్సులు పాయింట్లలోకి రాకముందే సీట్ల కోసం ప్రయాణికులు ప్రమాదకరస్థితిలో పరుగులు పెడుతున్నారు. కొంత మంది కదులుతున్న బస్సులు ఎక్కుతున్నారు. దీంతో డ్రైవర్లు పాయింట్ల వద్దకు వేగంగా తీసుకొస్తుండడంతో ప్రమాదాలకు అవకాశం ఉంది. సీట్ల కోసం తోపులాటలు, తీవ్ర వాగ్వాదాలు నిత్యకృత్యమయ్యాయి.

గుంటూరు ఆర్టీసీ బస్టాండులో బస్సు ఎక్కేందుకు ప్రయాణికుల పోటాపోటీ

స్త్రీశక్తి రద్దీ.. పెరగని బస్సులు

గతేడాది ఆగస్టు 15న ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకంతో రద్దీ అనూహ్యంగా పెరిగింది. అధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో ఇప్పటివరకు మహిళలు 3.19 కోట్ల ప్రయాణాలను ఉచితంగా చేశారు. రోజువారీ ప్రయాణికుల్లో లక్ష మంది (62%) వారే. పల్లెవెలుగు బస్సుల్లో కాలు మోపలేని పరిస్థితి. రద్దీకి తగ్గట్టుగా బస్సుల్లేకపోవడం సమస్యగా మారింది. జిల్లాలో 18 మండలాలు, 222 గ్రామాలను కలుపుతూ 121 రూట్లలో బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ అధికారులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో అవస్థలను పట్టించుకోవడం లేదు. బాపట్ల, చీరాల రూట్లలో ప్రత్యేక సర్వీసులు నడపాల్సిన పరిస్థితి ఏర్పడింది.

సేవల్లో మెరిసి.. జాతీయస్థాయిలో మురిసి

మూడు పీహెచ్‌సీలకు ఎన్‌క్వాస్ గుర్తింపు

నరసరావుపేట, సత్తెనపల్లి, రఘురామ్‌నగర్, న్యూస్‌టుడే

ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించి పల్నాడు జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందింది. ఒకేసారి మూడు పీహెచ్‌సీలకు ఎన్‌క్వాస్ ధ్రువీకరణ లభించింది. దేశంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు జాతీయ నాణ్యత ప్రమాణాల సూచిక (నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్-ఎన్‌క్వాస్) ధ్రువీకరణను 2026 డిసెంబరు నాటికి పొందాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. ఎన్‌క్వాస్‌లో పల్నాడు జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉంది. అత్యధిక ఆసుపత్రులు ఇప్పటికే ధ్రువీకరణ పొందాయి.

నకరికల్లు పీహెచ్‌సీ వైద్య బృందం

రూ.3 లక్షల ప్రోత్సాహకం.. మాతాశిశు సంరక్షణ, ఓపీ, ఐపీ, అత్యవసర వైద్య సేవల విభాగం, ఆసుపత్రుల్లో వసతులు, వ్యాధి నిరోధక టీకాలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు వంటి అంశాలను కేంద్ర బృందం పరిశీలించి ఎన్‌క్వాస్ ధ్రువీకరణ అందజేస్తుంది. ఈ గుర్తింపు పొందిన పీహెచ్‌సీలకు రూ.3 లక్షలు ఇస్తారు. మూడేళ్లపాటు కేంద్రం నజరానా అందజేస్తుంది. ప్రోత్సాహక నగదును ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పన, వైద్య సేవల మెరుగుకు వినియోగించుకోవచ్చు.

సమష్టి కృషితో..

నకరికల్లు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎన్‌క్వాస్ జాతీయ బృందం ఆగస్టు 3, 4 తేదీల్లో సందర్శించి ఆరు విభాగాల సేవలను తనిఖీ చేసింది. పీహెచ్‌సీకి ఓవరాల్ స్కోర్ 91.53 శాతం ఇస్తూ ఎన్‌క్వాస్ సర్టిఫైడ్ చేసింది. రొంపిచర్ల మండలం రెడ్డిపాలెం పీహెచ్‌సీని ఆగస్టు 10, 11 తేదీల్లో కేంద్ర బృందం సందర్శించి.. ఓవరాల్ స్కోర్ 89.10 శాతంతో ఎన్‌క్వాస్ ధ్రువపత్రం జారీ చేసింది. నాదెండ్ల మండలం గణపవరం పీహెచ్‌సీని కేంద్రం బృందం జులై 29, 30 తేదీల్లో తనిఖీలు చేసింది. 89.88 శాతం ఓవరాల్ స్కోర్‌తో ఎన్‌క్వాస్ ధ్రువీకరణను కేంద్ర బృందం అందజేసింది. జిల్లాలోని ఆసుపత్రులు ఎన్‌క్వాస్ ధ్రువీకరణ పొందడంలో ఆ విభాగం జిల్లా సమన్వయకర్త డాక్టర్ రామ్ కీలకంగా వ్యవహరించారు. సమష్టి కృషితో మూడు పీహెచ్‌సీలు ఎన్‌క్వాస్ ధ్రువీకరణ పొందాయని, మిగిలిన అన్ని ఆసుపత్రులు జాతీయస్థాయి గుర్తింపు పొందేలా కృషి చేస్తామని డీఎంహెచ్‌వో రత్నమన్మోహన్, ఎన్‌క్వాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ రామ్ తెలిపారు.

కొత్తగా 304 స్పౌజ్ పింఛన్లు మంజూరు

నరసరావుపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఆగస్టు నెలకు సంబంధించి జిల్లాకు కొత్తగా 304 స్పౌజ్ పింఛన్లు మంజూరు చేసింది. భర్త చనిపోతే వెంటనే ఆ కుటుంబానికి ఆధారమైన భార్యకు స్పౌజ్ కింద పింఛన్లు మంజూరు చేస్తోంది. సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి వారికి పింఛను సొమ్ము అందించనున్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద జిల్లా వ్యాప్తంగా 2,66,003 మంది పింఛనర్లకు రూ.117.09 కోట్లను ఈ నెలలో పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేయాల్సిన నగదు అందింది.

కొత్త పింఛన్లపై జిల్లాలో వేలాది మంది కోటి ఆశలు పెట్టుకున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పలువురు ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన పింఛన్లు మంజూరు చేయలేదు. రెండేళ్లుగా వారి నిరీక్షణకు తెర దించేలా సెప్టెంబరు 2వ తేదీ నుంచి పింఛన్లకు దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. తొలుత వృద్ధులు, వితంతువులకు పింఛన్లు మంజూరు చేయనున్నారు. జిల్లాలో కొత్త పింఛన్ల కోసం 75 వేలకు పైబడి దరఖాస్తులు వివిధ రూపాల్లో దాఖలయ్యాయి. ఇప్పుడు కొత్తగా మరోసారి దరఖాస్తులు స్వీకరించనున్నారు.

బియ్యం గింజ గుట్టు తెలిసేట్టు!

రేషన్ బస్తాలకు క్యూఆర్ కోడ్

వినుకొండ, బొల్లాపల్లి, న్యూస్‌టుడే: బియ్యం రవాణా, పంపిణీలో అక్రమాలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం క్యూఆర్ కోడ్ విధానాన్ని తీసుకొచ్చింది. ప్రజాపంపిణీ వ్యవస్థలో లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యం అందించే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఎంపిక చేసిన ఎంఎల్‌ఎస్ పాయింట్ల పరిధిలో ఈ విధానం అమలు చేయగా పల్నాడు జిల్లాలో సెప్టెంబరు 1వ తేదీ నుంచి 50 శాతానికి పైగా దుకాణాల్లోనూ అమలు చేస్తున్నారు.

జిల్లాలో రేషన్ కార్డుల సంఖ్య	5,59,863
జిల్లాలో రేషన్ దుకాణాలు	1289
క్యూఆర్‌కోడ్ అమలు చేసేవి	580

స్కాన్ చేస్తే చాలు.. రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్‌కే) ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి (సీఎంఆర్) బియ్యాన్ని ఎఫ్‌సీఐ గోదాములకు చేరవేస్తారు. అక్కడి నుంచి మండల స్థాయి నిల్వ కేంద్రాలు (ఎంఎల్‌ఎస్) తర్వాత చౌకధరల దుకాణాలకు తరలించి కార్డుదారులకు అందజేస్తారు. బస్తాపై ఉన్న కోడ్ స్కాన్ చేస్తే ధాన్యం పూర్తి వివరాలు ఇట్టే తెలిసిపోతాయి. ధాన్యం ఏ సీజన్‌లో కొనుగోలు చేశారు. ఏ మిల్లు నుంచి సీఎంఆర్ వచ్చిందనే వివరాలు వెల్లడవుతాయి.

పంపిణీ సమయంలో.. ఎంఎల్‌ఎస్ పాయింట్ల నుంచి బస్తాలను రేషన్ దుకాణాలకు తరలించిన తర్వాత అక్కడి డీలర్లు యాప్‌లో ప్రతి బస్తాపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలి. తర్వాత ఈ-పోస్ యంత్రం ద్వారా స్కాన్ చేసి కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయాలి. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ట్యాగ్ ఉన్న ప్రతి బస్తాను స్కాన్ చేయాల్సిందేనని జిల్లా పౌరసరఫరాల అధికారి ఎంవీ ప్రసాద్ తెలిపారు.

మంత్రి లోకేశ్ నరసరావుపేట పర్యటన రేపు

జేఎన్‌టీయూ కళాశాల వసతి గృహాల ప్రారంభం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: తెదేపా జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సెప్టెంబరు 2న పల్నాడు జిల్లాలో పర్యటించనున్నారు. నరసరావుపేట మండలం కాకానిలోని జేఎన్‌టీయూ కళాశాలలో రూ.70 కోట్లు వెచ్చించి నిర్మించిన వసతి గృహాలను ప్రారంభించనున్నారు. 1,440 మంది విద్యార్థులకు వసతి అందుబాటులోకి రానుంది. ఈ నేపథ్యంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, తెదేపా ప్రాంతీయ సమన్వయకర్త బీటీ నాయుడు, ఎమ్మెల్యే అరవింద బాబు, గుంటూరు మేయర్ కోవెలమూడి నాని సోమవారం జేఎన్‌టీయూ కళాశాలను సందర్శించారు. అక్కడ వేదిక నిర్మాణం, ఇతర ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం తెదేపా కార్యాలయంలో సమావేశమై మాట్లాడుతూ లోకేశ్ పర్యటనను శ్రేణులు విజయవంతం చేయాలన్నారు. వసతిగృహాల ప్రారంభోత్సవం అనంతరం నియోజకవర్గ పార్టీ సమావేశంలో లోకేశ్ పాల్గొంటారని ఎమ్మెల్యే అరవిందబాబు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేస్తారన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు జానీసైదా, ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పర్యటన ఏర్పాట్లపై చర్చిస్తున్న నేతలు

జిల్లా పరిషత్తులకు భవనాల ఎంపిక

ములకలచెరువు పాలిటెక్నిక్ కళాశాలలో పల్నాడు కార్యాలయాలు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే : ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్తు పాలకవర్గం గడువు సెప్టెంబరు 24వ తేదీన ముగియనున్న తరుణంలో.. నూతనంగా ఏర్పాటు కానున్న పల్నాడు, బాపట్ల జిల్లా పరిషత్తుల కార్యాలయాలకు అధికారులు భవనాలను ప్రాథమికంగా ఎంపిక చేశారు. పల్నాడు జిల్లా పరిషత్తు కార్యాలయాన్ని నరసరావుపేటకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ములకలచెరువులోని మైనార్టీల పాలిటెక్నిక్ కళాశాల భవనాల్లో ఏర్పాటు చేసేందుకు జడ్పీ అధికారులు నిర్ణయించారు. ఇక్కడ గదులు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో ఎంపిక చేశారు. బాపట్ల జిల్లా పరిషత్తు కార్యాలయాన్ని బాపట్లలోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేయనున్నారు. ప్రాథమికంగా భవనాలను ఎంపిక చేసి దస్త్రాలు రూపొందించారు. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చిన తర్వాత.. నిబంధనల మేరకు ఉంటే వీటిని ఖరారు చేస్తారు. తాత్కాలికంగా రెండు జిల్లాపరిషత్తు కార్యాలయాలను ఈ భవనాల్లో ఏర్పాటు చేస్తారు. ఛైర్మన్, సీఈవో, డిప్యూటీ సీఈవోతో పాటు విభాగాల ఏవోలు, సిబ్బంది కోసం కనీసం పది గదులైనా అవసరమవుతాయి. రికార్డులు, దస్త్రాలను భద్రం చేసేందుకు స్టోర్ రూమ్, కంప్యూటర్ రూమ్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

ఉద్యోగుల్లో ఉత్కంఠ.. ❖ మండల పరిషత్తు పాలకవర్గాల గడువు సెప్టెంబరు 23వ తేదీతో ముగియనుంది. జడ్పీ పాలకవర్గం పాలన 24తో ముగుస్తుంది. దీంతో వారం రోజుల ముందే గుంటూరు జిల్లా పరిషత్తు నుంచి పల్నాడు, బాపట్ల జిల్లా పరిషత్తులను వేరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది.

తాత్కాలికంగా ఎంపిక చేశాం

ఉమ్మడి జిల్లా పరిషత్తు పాలకవర్గం గడువు ముగియనుండడంతో ఉన్నతాధికారుల సూచన మేరకు పల్నాడు, బాపట్ల జిల్లా పరిషత్తు కార్యాలయాల కోసం తాత్కాలిక భవనాలను ఎంపిక చేశాం. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వాటిని ఏర్పాటు చేస్తాం. **- వి.జ్యోతిబసు, సీఈవో, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్తు**

సీఈవో, డిప్యూటీ సీఈవోలతో పాటు ఉద్యోగులను కేటాయించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగి పాలకవర్గాలు కొలువుదీరే వరకు ఆయా జిల్లా కలెక్టర్లను జడ్పీ ప్రత్యేక అధికారులుగా నియమించనున్నారు.

❖ ఉమ్మడి జిల్లా పరిషత్తు ఉద్యోగులను గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లా పరిషత్తులకు దామాషా విధానంలో కేటాయించాల్సి ఉండడంతో సిబ్బంది సర్వత్రా ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఎవరు ఏ జిల్లా పరిషత్తుకు వెళతారో తెలియని పరిస్థితి ఉండడంతో కొంత ఆందోళనలో ఉన్నారు.

❖ జిల్లా పరిషత్తు పునర్వ్యవస్థీకరణకు ముందే జిల్లా క్యాడర్‌లోని పోస్టుల ఖాళీలను ఉద్యోగులకు పదోన్నతులు ద్వారా భర్తీ చేసేందుకు సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నారు. జడ్పీ విభజన జరిగితే దీర్ఘకాలం పదోన్నతులు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో ఆఫీస్ సబార్డినేట్లు, రికార్డ్, ల్యాబ్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లుగా.. జూనియర్ అసిస్టెంట్లు సీనియర్ అసిస్టెంట్లుగా.. ఎస్ఏలు పరిపాలన అధికారులుగా పదోన్నతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

పులిచింతల ప్రాజెక్టుకు రూ.2.07 కోట్లు విడుదల

ఈనాడు, అమరావతి: డాక్టర్ కేఎల్‌రావు పులిచింతల ప్రాజెక్టు నిర్వహణ కోసం రూ.2,07,40,529కు పరిపాలన అనుమతులు ఇస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాజెక్టులో అవసరమైన పనులు చేపట్టడానికి కృష్ణా డెల్టా ముఖ్య ఇంజినీర్ పంపిన ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. పులిచింతల డ్యామ్‌కు కుడివైపున కంట్రోల్ ప్యానల్ గది, డీజిల్ జనరేటర్ సెట్ల అభివృద్ధికి నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు.

అక్షర కాంతులు.. భవితకు వెలుగులు

సంపూర్ణ అక్షరాస్యత సాకారం లక్ష్యంగా కార్యక్రమం

నరసరావుపేట, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

ప్రగతికి సోపానమైన అక్షరం అందరికీ ముఖ్యంగా నిరక్షరాస్యులైన వయోజనులకు చేరువ కాబోతోంది. సంపూర్ణ అక్షరాస్యత సాకారం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అక్షర ఆంధ్ర అమలు చేస్తోంది. తొలివిడతలో మంచి ఫలితాలు రావడంతో రెండో విడతలో యువత, వయోజనుల్లో నిరక్షరాస్యులు అందరిని అక్షరాస్యుల్ని చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వయోజనుల్ని గుర్తించారు. జిల్లాలో రెండో విడతలో 1,39,163 మందిని అక్షరాస్యుల్ని చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ నెల 8వ తేదీ నుంచి రెండోవిడత అక్షర ఆంధ్ర అమలుకు సన్నాహాలు చేస్తున్నారు.

పాఠం వింటున్న వయోజనులు

❖ పదిహేను నుంచి 59 ఏళ్లలోపు వయసు కలిగి నిరక్షరాస్యులైన వారితో అక్షరాలు దిద్దించనున్నారు. చదవడం, రాయడంతోపాటు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాల నుంచి బయటపడటం, సామాజిక అంశాలపై అవగాహన కల్పించనున్నారు.

❖ స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు, వీబీ జీ రామ్‌జీ ఉపాధి శ్రామికులు, వివిధ వృత్తులు చేసుకునే వారిలో నిరక్షరాస్యుల్ని డీఆర్‌డీఏ, మెప్మా, డ్వామా ద్వారా గుర్తించారు.

❖ ప్రతి 10 మంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీరు సేవలందించనున్నారు. రోజూ సాయంత్రం 5- 7 గంటల వరకు అభ్యసన తరగతులు నిర్వహించనున్నారు. పుస్తకాల్ని ఉచితంగా ప్రభుత్వమే అందజేస్తుంది. కోర్సు పూర్తయిన తర్వాత పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులకు ధ్రువపత్రం అందజేస్తారు. అక్షర ఆంధ్ర అమలు బాధ్యతను వయోజన విద్య శాఖకు అప్పగించారు.

❖ అక్షర ఆంధ్ర తొలివిడతలో 1,27,607 మందిని అక్షరాస్యులుగా చేశారు. 1,27,382 మంది పరీక్ష రాసి ఉత్తీర్ణులయ్యారు.

❖ రెండోవిడతలో 1,39,163 మందిని అక్షరాస్యుల్ని చేయనున్నారు. వీరిలో పురుషులు కూడా ఉన్నారు. 14,549 మంది వాలంటీర్లు అక్షర ఆంధ్రలో సేవలందించనున్నారు. ఇప్పటికే 1.35 లక్షల మంది నిరక్షరాస్యుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.

❖ అత్యధికంగా నరసరావుపేట మండలంలో 6,325 మంది, బొల్లాపల్లి 5,569, అచ్చంపేట 5,111, నూజెండ్ల 4,686, క్రోసూరు 4,635, పిడుగురాళ్ల 4,630, నకరికల్లు 4,559, మాచర్ల 4,456, వినుకొండ మండలంలో 4,238 మంది అక్షర ఆంధ్రలో అభ్యాసకులుగా నమోదయ్యారు.

జిల్లాలో రెండోవిడత అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వయోజన విద్య విభాగం అధికారులు తెలిపారు.

(c) eenadu

అర్జీల పరిష్కారంలో బాధ్యతగా మెలగండి

పీజీఆర్ఎస్‌కు 78 వినతులు

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ కృతికాశుక్లా, అధికారులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో అర్జీదారుల సమస్యలను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికాశుక్లా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి మాట్లాడారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలన్నారు. వృద్ధులు, దివ్యాంగుల సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ఈ వ్యవస్థ పారదర్శకంగా, సమర్థంగా పని చేసేందుకు ప్రభుత్వం క్యూఆర్ కోడ్ ప్రదర్శించిన విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. డీఆర్వో ఆర్డియ్య, జేసీ...డీపీవో నాగేశ్వరనాయక్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ గ్రంథాలరెడ్డి, జీఎస్‌డబ్ల్యూఎస్ నోడల్ అధికారి లీలారాణి తదితరులు ఉన్నారు.

రజకులను ఎస్సీల్లో చేర్చాలి.. రాష్ట్రంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం, ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. 2016లో చంద్రబాబు రజకులను ఎస్సీల్లో చేర్చేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారన్నారు. సీఎం ఇచ్చిన మాటను నిలుపుకోవాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.

పీఆర్సీ కమిషన్ నియమించాలి.. రాష్ట్రంలో వేతన సవరణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వేతన, డీఏ బకాయిలు విడుదల చేయాలని, పీఆర్సీ కమిషన్ నియమించాలని, ఐఆర్ ప్రకటించాలని, ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. డిమాండ్ల పరిష్కారానికి ఈనెలాఖరు ఉద్యమం చేపడతామని జేఏసీ అధ్యక్షుడు నాగముల్లేశ్వరరావు, తిరుపతి రావు, అమరావతి, దిల్లాడేదిరి పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన పెంపొందించండి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో హెచ్ఐవీపై అవగాహన కల్పించాలని కలెక్టర్ కృతికాశుక్లా అన్నారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో 15 రోజుల పాటు హెచ్ఐవీపై ప్రచారం నిర్వహించేందుకు సిద్ధం చేసిన ఎల్ఈడీ వాహనాన్ని సోమవారం కలెక్టరేట్‌లో ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరికీ హెచ్ఐవీపై అవగాహన ఉండాలన్నారు. బాధితులకు ప్రభుత్వం ఉచిత చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనుమానం ఉన్న వారు సమీపంలో ఉన్న వైద్యశాలను సంప్రదించి వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ రత్నమన్మోహన్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి మాధవీలత తదితరులు ఉన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృతికాశుక్లా సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ, ర్యాంప్ కార్యక్రమాల అమలు, పురోగతిపై చర్చించారు. అనంతరం గత సమావేశ నిర్ణయాలపై తీసుకున్న చర్యలను జిల్లా పరిశ్రమల అధికారి ఎస్వీ సురేష్ వివరించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం భవన నిర్మాణం, క్లస్టర్ పురోగతి, చిన్న మధ్యతరహా పరిశ్రమలకు మంజూరు చేసిన ప్రోత్సాహకాలు, ఏపీఐఐసీ పారిశ్రామిక పార్కుల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ SHRIRAM Finance
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
ఆఫీస్ అడ్రస్ : జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైను, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్) ప్రకారం పూర్వం **శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (SCUF)** అని పిలువబడే ప్రస్తుత **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ క్రింద పేర్కొన్న **ఋణగ్రహీతకు** క్రింద పేర్కొన్న బకాయి సొమ్ము చెల్లించవలసినదిగా క్రింద తెలిపిన తేదీన డిమాండు నోటీసు జారీచేసియున్నారు.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **డి.29-08-2026** న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :
1) మంజుల మాధవి, భర్త : శ్రీను, వయస్సు : 37 సం॥లు, ఒసిసి : శారీస్ సెంటర్, నివాసము : డి.నెం.12-2-403, పాత టౌన్, వార్డు-21, మాచర్ల, గుంటూరు జిల్లా-522426.
2) వై. నాగేశ్వరరావు, తండ్రి : రాములయ్య, వయస్సు : 62 సం॥లు, నివాసము : డి.నెం.14-1-387, 11వ వార్డు, రైల్వే స్టేషన్ రోడ్ దగ్గర, మాచర్ల, గుంటూరు జిల్లా-522426.
3) వై. నాగరాజు, తండ్రి : నాగేశ్వరరావు, వయస్సు : 31 సం॥లు, నివాసము : డి.నెం.14-1-387, 11వ వార్డు, రైల్వే స్టేషన్ రోడ్ దగ్గర, మాచర్ల, గుంటూరు జిల్లా-522426.
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము రూ.23,24,300/- (అక్షరాల ఇరవైమూడు లక్షల ఇరవైనాలుగు వేల మూడు వందల రూపాయలు మాత్రమే)
లోన్ అకౌంట్ నెంబరు : Mcrl1tf1901310002
డిమాండ్ నోటీసు తేది : 10-11-2025.

స్థిరాస్తుల వివరములు

మీలో మంజుల మాధవి పేరున గల ఆస్తి వివరములు: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ జిల్లా, మాచర్ల మునిసిపల్ ఏరియా, మాచర్ల, 2వ బ్లాక్, డి.నెం.1008/16యఫ్1బి, అసెస్‌మెంట్ నెం.1022010825 మరియు పాత డోరు నెం.2-344, ప్రస్తుతం డోరు నెం.2-409/4 నందు $86^2/_3$ చ॥గ॥లు లేదా 72.456 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ఇంటికి సంబంధించిన ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** చల్లా పార్వతమ్మ యొక్క ఇల్లు, **దక్షిణం:** మంజుల కృష్ణ యొక్క స్థలము, **పడమర :** మంజుల దయామణి యొక్క స్థలము, **ఉత్తరం :** బజారు. పై హద్దుల మధ్యగల $86^2/_3$ చ॥గ॥లు లేదా 72.456 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము అందులోని ఇంటి అసెస్‌మెంట్ నెం.1022010825 మరియు పాత డోరు నెం.2-344, ప్రస్తుతం డోరు నెం.2-409/4 మాత్రమే. **(ఈ ఆస్తి మాచర్ల ఎస్.ఆర్.ఓ నందలి దస్తావేజు నెం.48/2005 కు సంబంధించినది).**

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **(యస్‌యఫ్‌యల్)** అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుట గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.
తేది : 29-08-2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : గుంటూరు. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు న్యాయం చేయండి

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నేతలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ అంశంలో న్యాయం చేయాలని యూటీఎఫ్ నేతలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సంఘం జిల్లా కార్యాలయంలో సోమవారం యూటీఎఫ్ ముఖ్యనేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 3వ తేదీ నిర్వహించ తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలు ఆవిష్కరించారు. విద్యాహక్కు చట్టంలో సవరణ చేసేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నేతలు కోరారు.

వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తే మేలు

రైతులతో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ సమూన్

కంటెపూడి (సత్తెనపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను పాటించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ మనజిర్ జిలానీ సమూన్ అన్నారు. సత్తెనపల్లి మండలం కంటెపూడి సమీపంలో పత్తి పొలాలను ఆయన సోమవారం పరిశీలించారు. పంట సాగును ఈ-పంట యాప్‌లో నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. ప్రస్తుతం పత్తిలో బెట్టను తట్టుకునేందుకు చేపట్టాల్సిన చర్యలను డాట్ శాస్త్రవేత్త ఎన్.నగేష్ వివరించారు. సత్తెనపల్లి సబ్‌డివిజన్‌లో సాగవుతున్న పంటల పరిస్థితిని ఏడీఏ రవిబాబు వివరించారు. ఏవో సుబ్బారెడ్డి, ఏఈవో యేసేబు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాధనం నిరుపయోగం కానివ్వొద్దు

మంత్రి పార్థసారథికి శాలువా కప్పిన డాక్టర్ గోగినేని సాంబశివరావు తదితరులు

వినుకొండ, న్యూస్‌టుడే: ప్రజాధనంతో కట్టిన ఇళ్లలో పేదలు చేరాలని మంత్రి పార్థసారథి కోరారు. ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం పాల్గొన్న ఆయన తిరుగు ప్రయాణంలో వినుకొండలోని వైద్యవిధాన పరిషత్ మాజీ సభ్యుడు డాక్టర్ గోగినేని సాంబశివరావు ఆహ్వానం మేరకు ఆయన ఇంటికొచ్చారు. ఈ సందర్భంగా ఆయనను తెదేపా లీగల్ సెల్ నాయకులు రామకోటేశ్వరరావు, పి.సైదారావు, సిద్ధయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే' ఆయనను కలిసి గత ప్రభుత్వంలో పేదలకు కేటాయించిన కాలనీల్లో ఇళ్లు ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయని వాటిపై ఏమైనా చర్యలు తీసుకుంటారా? అని ప్రశ్నించగా పూర్తయిన ఇళ్లను నిరుపయోగంగా ఉంచడం తగదన్నారు. వాటిని అలాగే వదిలేస్తే ప్రజాధనం వృథా చేసినట్లేనన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఇళ్ల కోసం 10 లక్షల దరఖాస్తులు వచ్చాయని వాటిల్లో 8లక్షల వరకు అర్హత ఉన్నట్లు మంత్రి తెలిపారు. మంత్రికి డాక్టర్ గోగినేని, కుమారుడు, కోడలు, డాక్టర్లు రఘువీర చక్రవర్తి, వినిత శాలువా కప్పారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ||కి రూ.లలో)
బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 120, రిటైల్ ధర - 147, చికెన్ విత్‌స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 257.
కృష్ణా జిల్లాలో వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 257.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును: బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక దరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 73311 65666

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 8142292071.

REAL ESTATE

GENERAL

బాపట్ల SBI నుండి అంబేద్కర్ మార్గ్ వెళ్ళే దారిలో 4 3/4 సె॥ల్లో ఉత్తరం ఫేసింగ్ గల పాత ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్ర. 9885095025.

PLOT FOR SALE

GENERAL

గుంటూరు, గుజ్జనగుండ్ల సమీపంలో పెదపలకలూరు నందు CRDA అప్రూవ్డ్ రెసిడెన్షియల్ ప్లాట్స్, CC రోడ్లు, డ్రైనేజీ, కాంపౌండ్ వాల్, ఎలక్ట్రిసిటీ మొ.లకు సదుపాయాలతో. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 7569991020.

అమరావతి రోడ్డుకు, ఇన్నర్ రింగ్‌రోడ్డుకు దగ్గరలో 700, 300 గజాల ఓపెన్ ప్లాట్ గులాబీ తోటతో సేల్. క్లియర్ టైటిల్.. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 9010334569.

PROPERTY FOR SALE

GENERAL

446 yds house with 8 portions sheets @ mangaldas nagar. 2nd bit vja road @ land cost. ✆ 9494800160

TO LET

WANTED

మంగళగిరి నుండి 5 కిలోమీటర్ల పరిధి లో 4000 sqft గోడౌన్ కావలెను (స్టీల్ డోర్స్ మరియు విండోస్ కొరకు) ✆ 9100994692.

JOBS

WANTED
శ్రీప్రధ లూబ్స్ & పెట్రో కెమికల్స్
AP+TG తెలుగు రాష్ట్రాలకు ఇండస్ట్రియల్ మరియు కమర్షియల్ ప్రొడక్ట్స్ ముఖ్యంగా MTO, Toluene, Hexane మార్కెటింగ్ కోసం B2B సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
అనుభవం: 2 TO 8 సం॥లు B2B ఇండస్ట్రియల్ సేల్స్‌లో పై ప్రొడక్ట్స్ మార్కెటింగ్‌లో అనుభవం / కస్టమర్ పరిచయాలు ఉన్నవారికి ప్రాధాన్యత.
జీతం: 30,000 to 50,000+ ఇన్‌సెంటివ్స్+TA, DA.
దరఖాస్తుకు పూర్తి బయోడేటా మరియు మిగిలిన వివరాలు పంపించగలరు.
vishpt.edu@gmail.com
ఇంటర్వ్యూ Dates: 3-9-26, 4-9-26
టైం: 9 AM to 5 PM
Venue : సన్నిధి హోటల్
NRP రోడ్డు, గాంధీనగర్, విజయవాడ.
79812 56333
99890 77477

ఆఫీసు అసిస్టెంట్ కావలెను. బికాం, 3 సం॥లు కంప్యూటర్ అకౌంట్స్‌పై అనుభవం, తెలుగు, ఇంగ్లీష్ భాషలపై పరిజ్ఞానం, రెజ్యూములను kamathamjobs@gmail.com కు పంపగలరు. అర్హతను బట్టి మంచి వేతనం.

ప్రముఖ స్టార్ హోటల్ "గీతా రీజెన్సీ" నందు పనిచేయుటకు రుబ్బింగ్, కెప్టెన్స్, వెయిటర్స్, కిచెన్ అసిస్టెంట్స్, రూమ్ సర్వీస్ వెయిటర్స్, ఆర్డర్ టేకర్స్, హౌస్ కీపింగ్ బాయ్స్, కాఫీ స్టాల్, స్టోర్ కీపర్స్, రెస్టారెంట్ ఇంచార్జి మరియు కన్‌స్ట్రక్షన్ సూపర్‌వైజర్స్ వెంటనే కావలెను. అనుభవమును బట్టి ఆకర్షణీయమైన జీతం. సంప్ర. 4/1, అరండల్‌పేట గుంటూరు. 9949077525.

డెలివరీ బాయ్స్ & గర్ల్స్ (పార్ట్ టైం 5-6 గం||) సంపాదన 20K to 30K. ఆఫీస్ స్టాఫ్ (ఫుల్ టైం 10 గం||) లొకేషన్ : మంగళగిరి, తాడేపల్లి, నంబూరు, చిన్నకాకాని, వడ్డేశ్వరం, కురుగల్లు, ఫోన్ : 6304669595, లొకేషన్ : సత్తెనపల్లి, పెదకూరపాడు, సాతులూరు, క్రోసూరు, రాజుపాలెం, మేడికొండూరు, ముప్పాళ్ల ✆ 7396569618

విజయవాడలోని ప్రముఖ విద్యాసంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 9182513039

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

వంకాలయపాడులోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు రెడీమిక్స్ ప్లాంట్ ఆపరేటర్ కావలెను. 2y-3y అనుభవం గలవారు సంప్ర|| 8019319415.

తెనాలి బస్టాండ్ నందు RTC బస్సులో టికెట్లు కొట్టుటకు తెనాలి పరిసర ప్రాంతాలవారు కావలెను. జీతము 8500/- సంప్ర|| సెల్: 8374256672.

పంజాబ్ నేషనల్‌బ్యాంక్ మెట్‌లైఫ్‌లో టీమ్ రిక్రూట్ చేయుటకు మేనేజర్స్ కావలెను. ఆన్‌రోల్ జాబ్ 30K + Incent. వర్క్ ఫ్రమ్ హోమ్. 9949839400, 9032592584

SECURITY GUARDS

Wanted ex army Persons to work as Security Guards at Nambur - 8331029045.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ SHRIRAM Finance
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
ఆఫీస్ అడ్రస్ : జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైను, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్) ప్రకారం పూర్వం **శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (SCUF)** అని పిలువబడే ప్రస్తుత **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ క్రింద పేర్కొన్న **ఋణగ్రహీతకు** క్రింద పేర్కొన్న బకాయి సొమ్ము చెల్లించవలసినదిగా క్రింద తెలిపిన తేదీన డిమాండు నోటీసు జారీచేసియున్నారు.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **డి.29-08-2026** న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :
1) ఆత్మకూరి శ్రీనివాసరావు, తండ్రి : ఆత్మకూరి సుబ్బారావు, నివాసము : డి.నెం.13-1-409/1, మాచర్ల, పాత సరస్వతి శిశుమందిర్ లైన్, మాచర్ల, గుంటూరు జిల్లా-522426.
2) ఆత్మకూరి మణి శంకర్, ఆత్మకూరి శ్రీనివాసరావు, నివాసము : డి.నెం.13-1-409/1, మాచర్ల, పాత సరస్వతి శిశుమందిర్ లైన్, మాచర్ల, గుంటూరు జిల్లా-522426.
3) ఇ. బాల కోటేశ్వరరావు, తండ్రి : ఇ. సుబ్బారావు, నివాసము : డి.నెం.13-1-320, రామాలయం ఎదురు, మాచర్ల, గుంటూరు జిల్లా-522426.
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము రూ.23,50,127/- (అక్షరాల ఇరవైమూడు లక్షల యాభై వేల నూట ఇరవైఏడు రూపాయలు మాత్రమే)
లోన్ అకౌంట్ నెంబరు : MCRL1TF1503230003
డిమాండ్ నోటీసు తేది : 23-02-2026.

స్థిరాస్తుల వివరములు

మీలో ఆత్మకూరి మణి శంకర్ పేరున గల ఆస్తి వివరములు: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ జిల్లా, మాచర్ల రెవిన్యూ ఏరియా, మాచర్ల, డి.నెంబర్లు 969, 970, 971, 972, 999 మరియు 1003/2, మునిసిపల్ అప్రూవల్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.25కు చెందిన 221.65 చ॥గ॥లు లేదా 187.29 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీ స్థలమునకు సంబంధించిన ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.16 లోని స్థలము -43.6 అ॥లు, **దక్షిణం:** సర్కారు డొంక -45 అ॥లు, **పడమర :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు -45.2 అ॥లు, **ఉత్తరం :** ప్లాట్ నెం.24 లోని స్థలము -45 అ॥లు. పై హద్దుల మధ్యగల ప్లాట్ నెం.25కు చెందిన 221.65 చ॥గ॥లు లేదా 187.29 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీ స్థలము మాత్రమే. **(ఈ ఆస్తి మాచర్ల ఎస్.ఆర్.ఓ నందలి దస్తావేజు నెం.1890/2013 కు సంబంధించినది).**

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **(యస్‌యఫ్‌యల్)** అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుట గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.
తేది : 29-08-2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : గుంటూరు. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ SHRIRAM Finance
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
ఆఫీస్ అడ్రస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైను, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

భౌతిక స్వాధీనత ప్రకటన రూలు 8(1) (స్థిరాస్తిపై)

రిఫరెన్స్: లోన్ అకౌంట్ నెం. MCRL1TF1701270003

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు: 1) రావూరి శ్రీహరి, తండ్రి: వెంకటేశ్వర్లు,** వయస్సు: 39 సం॥లు, నివాసం: డి.నెం.9-339, దక్షిణ గడ్డ, వార్డు నెం.9, దాచేపల్లి, గుంటూరు జిల్లా-522414, **2) సిహెచ్. నాగరాజు, తండ్రి: వెంకటేశ్వర్లు,** వయస్సు: 34 సం॥లు, నివాసం: డి.నెం.9-456, మెయిన్ రోడ్డు, చైతన్య విద్యాశాల, దాచేపల్లి, గుంటూరు జిల్లా-522414,, **మీ అందరూ చెల్లించవలసిన** బకాయిసొమ్ము **రూ.26,94,726/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల తొంభై నాలుగు వేల ఏడు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రము) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.21-11-2025** న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది ఏమనగా, ఈ దిగువ సంతకందారు మా కార్యనిర్వాహకుడి సహాయంతో సదరు చట్టములోని సెక్షన్ 13(4) ప్రకారం (చట్టం) రూలు 8 లో తెలిపిన దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.28-02-2026న స్వాధీనత తీసుకున్నారు, మరియు అధీకృత అధికారి సదరు చట్టం క్రింద ఎగ్జిక్యూటివ్‌ల సహాయంతో ది.28-08-2026న భౌతికంగా స్వాధీనత తీసుకున్నారు.** ఎందుకనగా, దిగువ తెలిపిన తనఖా ఆస్తి ఖాళీ భూమి, కావున అధీకృత అధికారి ఈ రోజున అనగా **ది.28-08-2026న** నేరుగా భౌతిక స్వాధీనాన్ని తీసుకున్నారు.
సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **రూ.26,94,726/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల తొంభై నాలుగు వేల ఏడు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

స్థిరాస్తుల వివరములు

శ్రీ రావూరి శ్రీహరి గారికి చెందిన స్థిరాస్తి వివరములు: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గురజాల సబ్ జిల్లా, దాచేపల్లి మండలం, దాచేపల్లి గ్రామ పంచాయతీ ప్రాంతం, దాచేపల్లి గ్రామం, డి.నెం.1058/ నందలి ఎ.0.70 సెంట్లు, అందులోని ఎ.0.64 సెంట్లలో బ్లాక్ నెం.12, డోర్ నెం.12-1 దగ్గర 145.59 చ॥గ॥లు లేదా 122.29 చ॥మీ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** బజార్-25.4 అడుగులు, **దక్షిణం:** బజార్-52 అడుగులు, **పడమర:** బజార్-25.4 అడుగులు, **ఉత్తరం:** జగన్నాధం దావీదు యొక్క స్థలం-51.6 అడుగులు.
పైన తెలిపిన హద్దుల మధ్య **1310.31 చ॥అ॥లు** లేదా **145.59 చ॥గ॥లు** లేదా **122.29** చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలము మాత్రమే.
(ఈ ఆస్తి గురజాల ఎస్.ఆర్.ఓ నందలి దస్తావేజు నెం.192/2013కు అనుబంధంగా ఉంటుంది)
తేది : 28-08-2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : గుంటూరు. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ SHRIRAM Finance
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
ఆఫీస్ అడ్రస్ : జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైను, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్) ప్రకారం పూర్వం **శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (SCUF)** అని పిలువబడే ప్రస్తుత **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ క్రింద పేర్కొన్న **ఋణగ్రహీతకు** క్రింద పేర్కొన్న బకాయి సొమ్ము చెల్లించవలసినదిగా క్రింద తెలిపిన తేదీన డిమాండు నోటీసు జారీచేసియున్నారు.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **డి.28-08-2026** న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :
1) మొహమ్మద్ రఫి షేక్, తండ్రి : షేక్ అమీర్, వయస్సు : 42 సం॥లు, ఒసిసి : **మొహమ్మద్ రఫి వెల్డింగ్ వర్క్స్,** నివాసము : డి.నెం.20-5-85, నాగన్నకుంట, వడ్డవల్లి, సత్తెనపల్లి (పోస్టు & మండలం), గుంటూరు జిల్లా-522403.
2) షేక్ గౌసియా బేగం, భర్త : మొహమ్మద్ రఫి, వయస్సు : 32 సం॥లు, నివాసము : డి.నెం.20-5-85, నాగన్నకుంట, వడ్డవల్లి, సత్తెనపల్లి (పోస్టు & మండలం), గుంటూరు జిల్లా-522403.
3) షేక్ మాహబు సుభాని, తండ్రి : ఖాదర్ మస్తాన్, వయస్సు : 55 సం॥లు, నివాసము : డి.నెం.22-3-63/1, పెద్ద మసీదు వీధి, ముస్లిం పేట, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా-522403.
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము రూ.31,94,751/- (అక్షరాల ముప్పైఒక్క లక్షల తొంభైనాలుగు వేల ఏడు వందల యాభైఒక్క రూపాయలు మాత్రమే)
లోన్ అకౌంట్ నెంబరు : STNLITF1804300009
డిమాండ్ నోటీసు తేది : 24-02-2026.

స్థిరాస్తుల వివరములు

మీలో షేక్ గౌసియా బేగం పేరున గల ఆస్తి వివరములు: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి మునిసిపల్ ఏరియా, సత్తెనపల్లి గ్రామము, సమీప డోరు నెం.23-5-21, డి.నెం.120-ఎ2 నందు మొత్తం ఎ.2.09 సెంట్ల విస్తీర్ణము అందులోని 245 చ॥గ॥లు లేదా 205.8 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలమునకు సంబంధించిన ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** షేక్ బీబి యొక్క ఆస్తి -80 అ॥లు, **దక్షిణం:** బజారు -25 అ॥లు, **పడమర :** షేక్ ఆదాం యొక్క ఆస్తి -82 అ॥లు, **ఉత్తరం :** సయ్యద్ రబ్బాని యొక్క ఇల్లు -29.6 అ॥లు. పై హద్దుల మధ్యగల సమీప డోరు నెం.23-5-21 నందు 245 చ॥గ॥లు లేదా 205.8 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. **(ఈ ఆస్తి సత్తెనపల్లి ఎస్.ఆర్.ఓ నందలి దస్తావేజు నెం.3340/2015 కు సంబంధించినది).**

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **(యస్‌యఫ్‌యల్)** అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుట గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.
తేది : 28-08-2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : గుంటూరు. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ SHRIRAM Finance
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
ఆఫీస్ అడ్రస్ : జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైను, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్) ప్రకారం పూర్వం **శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (SCUF)** అని పిలువబడే ప్రస్తుత **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ క్రింద పేర్కొన్న **ఋణగ్రహీతకు** క్రింద పేర్కొన్న బకాయి సొమ్ము చెల్లించవలసినదిగా క్రింద తెలిపిన తేదీన డిమాండు నోటీసు జారీచేసియున్నారు.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **డి.28-08-2026** న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :
1) తిరుపతి నీలం రాజు, తండ్రి : లక్ష్మయ్య, వయస్సు : 37 సం॥లు, ఒసిసి : శ్రీ శివపార్వతి లైటింగ్ & డెకరేషన్, నివాసము : డి.నెం.3-48/3, సమాదానపేట, గుంటూరు జిల్లా-522414
2) తిరుపతి శివ కుమారి, భర్త : తిరుపతి నీలం రాజు, వయస్సు : 32 సం॥లు, నివాసము : డి.నెం.3-48/3, సమాదానపేట, గుంటూరు జిల్లా-522414
3) తమ్మిశెట్టి రామకృష్ణ, తండ్రి : శ్రీరాములు, వయస్సు : 37 సం॥లు, నివాసము : డి.నెం.10-375, నారాయణపురం, దాచేపల్లి, గుంటూరు జిల్లా-522414.
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము రూ.20,66,679/- (అక్షరాల ఇరవై లక్షల అరవైఆరు వేల ఆరు వందల డెబ్భైతొమ్మిది రూపాయలు మాత్రమే)
లోన్ అకౌంట్ నెంబరు : MCRL1TF1712180001
డిమాండ్ నోటీసు తేది : 09-03-2026

స్థిరాస్తుల వివరములు

మీలో తిరుపతి నీలం రాజు పేరున గల ఆస్తి వివరములు: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గురజాల సబ్ జిల్లా, దాచేపల్లి మండలం, నడికూడి గ్రామపంచాయతీ ఏరియా, నడికూడి గ్రామము, డి.నెం.66/2ఎ/ఎ, నడికూడి కుగ్రామమైన నారాయణపురం, బ్లాక్ నెం.10, సమీప డోరు నెం.10-775 నందు 464.02 చ॥గ॥లు లేదా 389.78 చ॥మీ॥లు లేదా 4176.22 చ॥అ॥ల విస్తీర్ణముగలఖాళీ స్థలమునకు సంబంధించిన ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** 4 అ॥ల వెడల్పుగల గల్లీ బజారు -19.78 అ॥లు, **దక్షిణం:** తిరుపతి నీలం రాజు యొక్క స్థలము -173 అ॥లు, **పడమర :** బజారు -28.6 అ॥లు, **ఉత్తరం :** చర్చి స్థలము -173 అ॥లు. పై హద్దుల మధ్యగల 464.02 చ॥గ॥లు లేదా 389.78 చ॥మీ॥లు లేదా 4176.22 చ॥అ॥ల విస్తీర్ణముగలఖాళీ స్థలము మాత్రమే. **(ఈ ఆస్తి గురజాల ఎస్.ఆర్.ఓ నందలి దస్తావేజు నెం.5295/2016 కు సంబంధించినది).**

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **(యస్‌యఫ్‌యల్)** అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుట గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.
తేది : 28-08-2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : గుంటూరు. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ SHRIRAM Finance
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
ఆఫీస్ అడ్రస్ : జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైను, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్) ప్రకారం పూర్వం **శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (SCUF)** అని పిలువబడే ప్రస్తుత **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ క్రింద పేర్కొన్న **ఋణగ్రహీతకు** క్రింద పేర్కొన్న బకాయి సొమ్ము చెల్లించవలసినదిగా క్రింద తెలిపిన తేదీన డిమాండు నోటీసు జారీచేసియున్నారు.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **డి.28-08-2026** న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :
21 గ్రామాల్లోనూ.. నియోజకవర్గంలో చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండలాల్లోని 21 గ్రామాల్లో చెరువులను సాగర్ కాలువల నీటితో నింపుకోవచ్చు. ప్రస్తుతం అన్ని గ్రామాల్లోని చెరువుల్లో 20 నుంచి 30 శాతం మాత్రమే నీరుంది. చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల, కమ్మవారి పాలెం చెరువులను 10ఆర్ మేజర్ కాలువ ద్వారా, గోవిందపురం చెరువును గోవిందపురం మైనర్ కాలువ ద్వారా, కోమటినేనివారిపాలెం చెరువును తుర్లపాడు మేజర్ కాలువ ద్వారా నింపేందుకు ఏర్పాట్లు చేశారు. నాదెండ్ల మండలంలో తుర్లపాడు మేజర్ కాలువ ద్వారా కనపర్రు, ఎండుగుంపాలెం, అప్పాపురం, నాదెండ్ల, గణపవరం చెరువులను, పీబీసీ కెనాల్ నుంచి గొరిజవోలు, చందవరం, చిరుమామిళ్ల మేజర్ కాలువ ద్వారా సంక్రాంతిపాడు, జంగాలపల్లి, చిరుమామిళ్ల చెరువులను నింపే ఏర్పాట్లు చేశారు. యడ్లపాడు మండలంలో పీబీసీ కెనాల్ నుంచి యడ్లపాడు, మైదవోలు, గుత్తావారిపాలెం, జాలాది, సందెపూడి చెరువులను, చిరుమామిళ్ల మేజర్ ద్వారా సొలస చెరువును, కొండవీడు మేజర్ ద్వారా లింగారావుపాలెం చెరువును నింపేందుకు సిద్ధంగా ఉన్నారు.

కాలువ నుంచి నీరు ఎత్తిపోసేందుకు ఏర్పాటు చేస్తున్న 100 హెచ్‌పీ మోటార్లు

కనుల పండువగా ఆలయ వార్షికోత్సవం

పండరీపురం (చిలకలూరిపేట పట్టణం): పట్టణంలో శ్రీ శిర్డీ సాయినాథుని మందిరం వార్షికోత్సవాన్ని సోమవారం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రాక్షలతో ఏర్పాటు చేసిన సహస్ర కలశాభిషేకం పూజల్లో రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, డీఎస్పీ హనుమంతరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం స్వామికి మహాకుంభాభిషేకం నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు చల్లా విజయ్‌కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

న్యాయవాద వృత్తి ఉన్నతమైనది

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: న్యాయవాద వృత్తి ఉన్నతమైనదని స్థానిక 13వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయాధికారి ఎస్.రమేష్ అన్నారు. ఆయన పదవీ విరమణ సందర్భంగా న్యాయవాద సంఘ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రతిభ, నైపుణ్యం కలిగిన న్యాయవాదులకు నరసరావుపేట నెలవు అన్నారు. యువ న్యాయవాదులు క్రమశిక్షణతో శ్రమించి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. నరసరావుపేటలో విధులు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం దివంగత న్యాయవాదులు ఆర్.లక్ష్మీనారాయణ, గుండాల సురేష్‌బాబు, చిట్టిమాల సురేష్ చిత్రపటాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక న్యాయాధికారులు కిరణ్‌కుమార్, జోత్స్నశ్రీ, న్యాయవాద సంఘ అధ్యక్షుడు జి.వి సుబ్బారావు, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా న్యాయాధికారి రమేష్‌ను న్యాయవాదులు ఘనంగా సన్మానించారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయాధికారి రమేష్

చిరుమామిళ్లలో సరఫరా పునరుద్ధరించరూ!

చిరుమామిళ్ల(చిలకలూరిపేట గ్రామీణ): నాదెండ్ల మండలం చిరుమామిళ్ల గ్రామంలో వారం రోజులుగా రక్షిత నీటి పథకం నుంచి నీటి సరఫరాను నిలిపివేశారు. గ్రామంలో 1200 కుళాయిలు ఉన్నాయి. ప్రస్తుతం చెరువులో నీరు సమృద్ధిగా ఉంది. ఎవరు అధికారంలో ఉంటే ఆ పార్టీ వారు పథకాన్ని నిర్వహిస్తుంటారు. గత వైకాపా ప్రభుత్వంలో ఈ పథకాన్ని నిర్వహించిన వారిపై నిధుల దుర్వినియోగం కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఈ పథకాన్ని నిర్వహిస్తున్న వారు నీటి సరఫరా నిలిపేశారు. దీనిపై సోమవారం పీజీఆర్‌ఎస్‌లో జిల్లా కలెక్టర్‌కు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి బి.యాకోబు దృష్టికి తీసుకెళ్లగా పథకం నిలిచిన మాట వాస్తవమేనన్నారు. ఈ పథకం చాలా రోజుల నుంచి కమిటీ నిర్వహణలో ఉందన్నారు. విషయాన్ని జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. గ్రామస్థులు ఇబ్బంది పడకుండా రెండ్రోజుల్లో నీటి సరఫరా పునరుద్ధరించాలని సూచించారని తెలిపారు.

ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

నరసరావుపేట సెంట్రల్: ప్రజలకు నిరంతరం అండగా ఉండేది కూటమి ప్రభుత్వమని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో ఇంటింటికి తెదేపా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఎవరికైనా పథకాలు అందకుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు బి.టి.నాయుడు మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు చేకూరిందన్నారు. పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, మీరావలి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

ఫ్లయింగ్ టెన్నిస్ సౌత్‌జోన్ పోటీల్లో ప్రతిభ

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : తెలంగాణ ఫ్లయింగ్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 29 నుంచి 30 వరకు జరిగిన ఆరో సౌత్‌జోన్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో చిలకలూరిపేట మోడరన్ స్టెల్లార్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో అయిదు రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఏపీ జట్టు సబ్ జూనియర్ విభాగంలో ప్రథమ, జూనియర్ విభాగంలో ద్వితీయస్థానం సాధించాయి. ఏడో తరగతి విద్యార్థి అభినయ శ్రావణ్, 8వ తరగతి విద్యార్థి యశ్వంత్, మోహిత్‌సాయి సబ్ జూనియర్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. జూనియర్స్ విభాగంలో పదో తరగతి విద్యార్థి కె.దేవహర్షిత్, 9వ తరగతి విద్యార్థి బి.వరుణ్‌సాయి ప్రతిభ చాటారు. వీరిని మోడరన్ విద్యాసంస్థల ఛైర్మన్ చేబ్రోలు మహేష్, డైరెక్టర్ ప్రత్యూష, ప్రిన్సిపల్ విజయలక్ష్మి ప్రసూన, పీఈటీ నవీన్, ఉపాధ్యాయులు అభినందించారు.

పతకాలు చూపుతున్న విద్యార్థులు

బడి కోసం కార్యక్రమంపై విస్తృత ప్రచారం అవసరం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజలు, పూర్వవిద్యార్థులు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తల సహకారాన్ని సమీకరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడి కోసం కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేయాలని డీఈవో పీవీజే రామారావు, సమగ్రశిక్షా ప్రాజెక్టు సమన్వయకర్త శ్యాంప్రసాద్ తెలిపారు. దీనిపై స్థానిక ఎంఏఎం కళాశాలలో సోమవారం జిల్లాలోని సీఆర్‌పీలు, ఎంఈవో కార్యాలయ సిబ్బందికి ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీఈవో మాట్లాడుతూ బడి కోసం పోర్టల్ లక్ష్యం, దాతల భాగస్వామ్యం, నమోదు ప్రక్రియను వివరించారు. పాఠశాలలకు దాతలు నగదు, వస్తు రూపంలో అందించే ప్రతి సాయాన్ని పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. తద్వారా దాతల సహకారంతో పాఠశాలల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని పేర్కొన్నారు.

ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామంలో అందరూ ఐక్యతగా ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుందని గోల్కొండ గ్రూప్ సంస్థల ఛైర్మన్ నడికట్టు రామిరెడ్డి అన్నారు. నాదెండ్ల మండలం చిరుమామిళ్లలో గ్రామ దేవతల ఆలయ నిర్మాణానికి సోమవారం స్థల పరిశీలన చేశారు. కాలనీ వాసులు ఐక్యతగా ముందుకు వస్తే ఆలయ నిర్మాణం పూర్తవుతుందన్నారు. దేవాలయ నిర్మాణానికి తనవంతు ఎప్పుడు సహకారం ఉంటుందన్నారు. కాలనీ వాసులు ప్రతిఒక్కరూ పిల్లలను పాఠశాలకు పంపించి మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని సూచించారు.

నైపుణ్యం, జ్ఞానం.. విజయానికి ఆధారం

మాట్లాడుతున్న వ్యక్తిత్వ వికాస నిపుణుడు ప్రదీప్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంతో పాటు విజయం సాధించేందుకు వైఖరి, నైపుణ్యం, జ్ఞానం అనేవి ప్రధాన ఆధారాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు ప్రదీప్ అన్నారు. నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ప్రథమ బీటెక్ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జీవితం ఎంపికలపై ఆధారపడి ఉంటుందన్నారు. 15లక్షల మంది ఏటా ఇంజినీరింగ్ పూర్తి చేసుకుంటే కేవలం లక్ష మందికి మాత్రమే ఉద్యోగాలు వస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సానుకూల దృక్పథం అలవరచుకోవడం, భవిష్యత్తుపై దృష్టిసారించడం, కంఫర్ట్ జోన్ నుంచి బయట పడడం అవసరమన్నారు. ఈసందర్భంగా విద్యార్థుల నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సమావేశంలో కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ చక్రవర్తి, కార్యదర్శి రమేష్‌బాబు, ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డీన్ డాక్టర్ సునీల్ తదితరులు ఉన్నారు.

పల్లె ప్రజలకు ఆయుష్ వైద్యం చేరువ

నూజండ్ల: పల్లె ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావడానికే వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయుష్ వైద్యాధికారి మహదేవ్ అన్నారు. తెల్లబాడు ఎస్సీ కాలనీలో సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వ్యాధులు రావడానికి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. బోరు, బావి నీటిలో ఫ్లోరైడ్ ఎక్కువగా ఉన్నందున శుద్ధి చేసిన నీటిని మాత్రమే వాడాలన్నారు. గుండ్లకమ్మ నది నుంచి వచ్చే నీటిని కాచి చల్లార్చి తాగాలన్నారు. 48 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

వెలిగొండ ప్రారంభం చారిత్రక ఘట్టం

వినుకొండ: వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీరు విడుదల చేయడం చారిత్రక ఘట్టమని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కొనియాడారు. ఈమేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కరవుసీమ 30 ఏళ్ల కల నెరవేరిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూరదృష్టికి ఇది తార్కాణమని తెలిపారు. నిర్వాసిత కుటుంబాలకు 48 రోజుల్లో రూ.762 కోట్లు పరిహారం పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం పనిచేసిన అధికారులు, ఇంజినీర్లు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.

చేపలపై శ్రద్ధ.. చెరువులపై ఏది?

అధికారుల పర్యవేక్షణ కొరవడిందని ఆరోపణ

శావల్యాపురం, న్యూస్‌టుడే

ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో సరైన వర్షాలు లేక గ్రామాల్లో తాగునీటి చెరువులు అడుగంటాయి. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మంచినీటి చెరువులను నింపడానికి సాగర్ జలాలను విడుదల చేసింది. అయితే మండలంలోని కొన్ని గ్రామాల్లో ప్రస్తుతం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో ఎంతో కొంత నీరు ఉన్నా, శుభ్రత చర్యల పేరిట ప్రజలకు నీటి విడుదల నిలుపుదల చేసి చేపలు పట్టుకోవడానికి ప్రయత్నాలు చేపట్టారు. పంచాయతీ పరిధిలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులపై పంచాయతీ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించడంతో కొందరు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చెరువుల శుభ్రత, నీరు నింపే విషయంలో పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు సమన్వయంతో వ్యవహరించాల్సి ఉన్నా వారు పట్టించుకోవడం లేదు.

సన్నద్ధత ఏది?.. చెరువులు నింపేందుకు సాగర్ జలాలు విడుదల చేస్తామని సాగు నీటి శాఖాధికారులు ప్రకటించినా పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చెరువుల స్వచ్ఛతకు చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. చెరువుల్లో అడుగంటిన నీటిని బయటకు పంపించడం, కట్టలపై ఉన్న ముళ్లపొదలు, వ్యర్థాలు తొలగించడం, చెరువు కట్ట అంచున గడ్డిని కోయించడం వంటి పనులు చేయలేదు. అంతేకాకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను శుభ్రపర్చడంతో పాటు సున్నం చల్లించడం వంటి పనులు మండలంలో ఎక్కడా చేసిన దాఖలాల్లేవు. గ్రామాల్లోని ఓవర్ హెడ్ ట్యాంకులను కనీసం 15రోజులకు ఒకసారి శుభ్రపర్చాల్సి ఉన్నా ఎక్కడా అటువంటి పనులు జరగడం లేదు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టి, గ్రామాల్లోని ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

శావల్యాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు

ఎంపీడీవోకు ఫిర్యాదు..

శావల్యాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో నాలుగు అడుగుల మేర నీరు ఉన్నా చెరువు శుభ్రత పేరుతో కొంతమంది వ్యక్తులు చేపలు పట్టడానికి ప్రయత్నాలు చేపట్టారని మాజీ సర్పంచి జె.ఐరామ్మూర్తి ఎంపీడీవో పేరుమీన సీతారామయ్యకు సోమవారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామానికి వారం పాటు నీటి విడుదల నిలిపివేశారని ఇలా అయితే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని, తక్షణమే సాగర్ జలాలతో చెరువును నింపి గ్రామానికి నీటి విడుదల కొనసాగించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో, ఈవోపీఆర్డీ చెరువుల్లో అటువంటి పనులు జరగకుండా చర్యలు చేపడతామని, చెరువును సాగర్ జలాలతో నింపుతామన్నారు.

తంగేడుమల్లి మేజరు కాలువకు జలకళ

రొంపిచర్ల, నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: పల్నాడు, ఉమ్మడి ప్రకాశం జిల్లాల్లో పలు పల్లెలు, పట్టణాల్లో తాగునీటి అవసరాల కోసం విడుదలైన సాగర్ జలాలు సోమవారం తంగేడుమల్లి మేజర్ కాలువలోకి ప్రవేశించాయి. దీని పరిధిలో 8 చెరువులను నింపేలా చర్యలు తీసుకున్నారు. రొంపిచర్ల మండలం పరిధిలో ఆరేపల్లి, కొనకంచివారి పాలెం తదితర రక్షిత మంచి నీటి పథకాల చెరువులకు జలాలు చేరుకున్నాయి. తాగునీటి అవసరాల కోసమే వినియోగించుకోవాలని తహసీల్దార్ బండి నిర్మల తెలిపారు. చెరువులు నింపుకొనేందుకు 14 రోజుల పాటు నీటి సరఫరా కొనసాగుతుందని జలవనరులశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తెలిపారు.

రొంపిచర్ల వద్ద తంగేడుమల్లి మేజర్ కాలువలో నీరు

అదుపు తప్పిన లారీ
స్కూటీ, తోపుడుబండి ధ్వంసం

వినుకొండ రూరల్: వినుకొండ చెక్‌పోస్టు సెంటర్‌లో సోమవారం ఓ లారీ అదుపు తప్పడంతో స్కూటీ, తోపుడుబండి ధ్వంసమయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం డ్రైవర్ సోడా తాగేందుకు లారీని ఆపిన సమయంలో హ్యాండ్‌బ్రేక్ వేయలేదు. అతను సోడా తాగుతుండగా రోడ్డు వాలుగా ఉండడంతో లారీ ముందుకు కదిలి ఎదురుగా ఉన్న స్కూటీ, తోపుడుబండిని తొక్కుకుంటూ వెళ్లి సమీపంలో గుంతలో దిగబడి ఆగింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్కూటీ, తోపుడు బండి పూర్తిగా ధ్వంసమయ్యాయి. నష్టపరిహారం ఇవ్వడానికి డ్రైవర్ ఒప్పుకోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయలేదని సమాచారం.

లారీ కింద ధ్వంసమైన స్కూటీ

సుంకర మృతికి నివాళి

వినుకొండ: పట్టణ కూరగాయల వర్తక సంఘం అధ్యక్షుడు సుంకర శ్రీనివాసరావు మృతదేహానికి సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. గుండెపోటుతో ఆదివారం మృతి చెందిన ఆయన మృతదేహాన్ని శృంగారవనంలోని ఇంటి నుంచి ప్రత్యేక వాహనంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, జీడీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి నాగశ్రీను, జిల్లా కార్యదర్శి నిశ్శంకర శ్రీనివాసరావు, కాపు సంఘం నాయకులు, కూరగాయల వర్తకులు అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన మృతికి సంతాపంగా కూరగాయల దుకాణాలను మూసివేశారు.

కూలీల నుంచి నగదు వసూళ్లపై ఫిర్యాదు

వినుకొండ: వీబీజీ రామ్‌జీ పథకం కూలీల నుంచి కొంత మంది సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని భాజపా జిల్లా కార్యదర్శి మేడం రమేష్ ఆరోపించారు. ఈమేరకు సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. వినుకొండ మండలంలోని పలు గ్రామాలలో ప్రతి కూలీ నుంచి వారానికి రూ.300 చొప్పున వసూలు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఆర్టీసీ మెకానిక్, సచివాలయం మహిళా పోలీసు పేర్లతో వేతనాలు మార్చుతున్నట్లు ఆరోపించారు. ఇందుకు బాధ్యులైన ఏపీవోలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈమేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయానికి ఫిర్యాదు చేసినట్లు రమేష్ వెల్లడించారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే సాయం

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : చిలకలూరిపేట నుంచి గణపవరం వైపు వెళ్లే ప్రధాన మార్గంలో సోమవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ద్విచక్రవాహనంపై వెళ్తున్న యువకుడిని రోడ్డు దాటుతున్న గేదెలు ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ సమయంలో ఆ మార్గంలో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వాహనం దిగి క్షతగాత్రుడిని పరామర్శించారు. తన వాహనంలో ఎక్కించుకుని చిలకలూరిపేటలోని ఆసుపత్రిలో చేర్పించారు. అతనికి మెరుగైన వైద్యం చేయాలని వైద్యులకు సూచించారు.

నర్సింగ్ కళాశాలకు ఎస్సెన్షియల్ ధ్రువపత్రం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ నర్సింగ్ కళాశాలకు ప్రభుత్వం ఎస్సెన్షియల్ ధ్రువపత్రాన్ని సోమవారం జారీ చేశారు. ఈ కళాశాల విద్యార్థులు క్లినికల్ శిక్షణ పొందేందుకు గతంతో జారీ చేసిన అనుమతులను సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు కళాశాలను సందర్శించి విచారణ చేసిన నివేదికలు ప్రభుత్వానికి పంపారు. దీంతో అవసరమైన ధ్రువపత్రం జారీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు.

దస్తావేజు పోయినది

నా క్లయింట్ ఓగిబోయిన కోటయ్య గారి కుమారుడు సైదయ్య, డోర్ నెం.3–133, యాదవ బజార్, వాటర్ ట్యాంక్ దగ్గర, బుడంపాడు, గుంటూరు జిల్లా గారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా...!
నా క్లయింట్ వ్యవసాయం చేసి జీవించుచున్నాడు. నా క్లయింట్‌కు తన తండ్రి గారి నుండి వారసత్వరీత్యా గోవిందాపురం శాలూకు 1) డి.నెం.450లో యు.0.65 సెంట్లు, దస్తావేజు నెం.3925/1983, 2) డి.నెం.767/Aలో యు.0.50 సెంట్లు దస్తావేజు నెం.2005/1974 మరియు 3) డి.నెం:675/Aలో యు.0.49 సెంట్లు దస్తావేజు నెం.1206/1979 వెరశి యు.1.64 సెంట్లు ఆస్తి కలదు. సదరు ఆస్తికి సంబంధించి నా క్లయింట్ తండ్రి గారైన ఒగిబోయిన కోటయ్య గారు కొనుగోలు చేసిన విక్రయ దస్తావేజుల నెంబర్లు: 3925/1983, 2005/1974, 1206/1979 యస్.ఆర్.ఓ నరసరావుపేట అయి వున్నవి. నా క్లయింట్ ది:05-05-2026 ఉదయం 11:00 గంటలకు తన ఆస్తి గల గోవిందాపురం నుండి కావూరు గ్రామమునకు తన కుమారుడి ద్విచక్ర వాహనం మీద జిరాక్స్ నిమిత్తం బస్టాప్ సెంటర్‌లో గల జిరాక్స్ షాపుకు వెళ్లి బ్యాగ్ చూసుకొనగా అందులో ఆస్తి ఒరిజినల్ దస్తావేజుల నెంబర్లు: 3925/1983, 2005/1974, 1206/1979 పోయినవని గమనించి ఎంత వెతికినను దొరకలేదు. సదరు విషయమును చిలకలూరిపేట రూరల్ పోలీస్ వారికి రిపోర్ట్ ఇచ్చియున్నారు. ఎవరికయినా దొరికినచో నాకుగాని, చిలకలూరిపేట రూరల్ పోలీస్ వారికి గాని అందచేయగలరు. తగిన పారితోషికము ఇవ్వబడును.
చిలకలూరిపేట, ది:01-09-2026

వాకా రామగోపాల్ గౌడ్, న్యాయవాది
డోర్ నెం.I-443, కొత్తపేట, మంగళగిరి. సెల్: 9848116475

అశోక్ సేవాభావం అభినందనీయం

అశోక్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతో పాటు సామాజిక సేవలు చేస్తున్న ఉపాధ్యాయుడు మద్దుకూరి అశోక్ మహోన్నత వ్యక్తిగా చరిత్రలో నిలుస్తారని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రాజధాని గ్రామం మందడంలోని జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో మద్దుకూరి అశోక్ ఉద్యోగ విరమణ అభినందన సభ సోమవారం నిర్వహించారు. వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, మందడం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు నగేష్, తుళ్లూరు ఎంఈవో అజయ్‌కుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని అశోక్‌కు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు అశోక్ కులమతాలకు అతీతంగా సేవలందించారని కొనియాడారు. మద్దుకూరి ఫౌండేషన్ ద్వారా రూ.లక్షలు సేవా కార్యక్రమాలకు వినియోగించారన్నారు. వెయ్యికి పైగా శాస్త్రవేత్తల విగ్రహాలను వివిధ పాఠశాలలకు ఉచితంగా అందించారన్నారు.

మారెళ్లకు సత్కారం

పండరీపురం (చిలకలూరిపేట పట్టణం), న్యూస్‌టుడే : మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో పార్టీ శ్రేణులకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఐటీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మారెళ్ల అప్పారావు మాస్టర్ శిక్షకుడిగా సేవలందించిన విషయం తెలిసిందే. ఈయన సేవలను అభినందించి సీఎం చంద్రబాబు ప్రశంసాపత్రం అందించారు. ఈ నేపథ్యంలో అప్పారావును ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తన కార్యాలయంలో సోమవారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. డిజిటల్ యుగంలో సోషల్‌మీడియా ప్రాధాన్యతను గుర్తించి దానిపై పూర్తి అవగాహనతో పార్టీ అభివృద్ధికి అప్పారావు చేస్తున్న కృషి అజరామరమన్నారు. స్థానిక ఐటీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆభరణాల చోరీపై కేసు నమోదు

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: పర్చూరు మండలం నూతలపాడుకు చెందిన లక్ష్మీ భర్తతో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఇటీవల ఆమె తల్లికి ఆరోగ్యం బాగోలేదు. దీంతో నూతలపాడు వచ్చి తిరిగి హైదరాబాద్ వెళ్లేందుకు గత నెల 30న ఆదివారం పర్చూరులో నరసరావుపేట బస్సు ఎక్కారు. నరసరావుపేట బస్టాండ్‌లో దిగారు. సత్తెనపల్లిలో రైలు ఎక్కేందుకు మరో బస్సు ఎక్కి బ్యాగ్ పరిశీలించగా అందులో 12 సవర్ల బంగారు ఆభరణాలు కనిపించలేదు. దీంతో ఆమె ఒకటో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. ఎస్సై వంశీకృష్ణ తన బృందంతో బస్టాండ్‌లో సీసీ ఫుటేజ్‌లు పరిశీలించారు. బస్సును పుట్‌పాత్ దగ్గర కాకుండా ఆవరణలో ఆపడం, పైగా ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో పుటేజ్ క్షుణ్ణంగా కనిపించలేదని, దీనిపై కేసు నమోదు చేశామన్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుని బాధితురాలికి న్యాయం చేస్తామన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

కురిచేడు, న్యూస్‌టుడే: పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఓ వాహనాన్ని సోమవారం ఉదయం కురిచేడు గ్రామస్థులు చాకచక్యంగా పట్టుకున్నారు. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. నూజండ్ల మండలం చెర్వుకొమ్ముపాలేనికి చెందిన బి.దుర్గాప్రసాద్ మినీ వాహనంలో 80 బస్తాల పీడీఎస్ బియ్యాన్ని ప్రకాశం జిల్లా కురిచేడు సమీపం నుంచి తరలిస్తున్నాడు. గ్రామస్థులకు అనుమానం వచ్చి వాహనాన్ని వెంబడించగా నిందితుడు స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో వాహనాన్ని వదిలేసి పరారయ్యాడు. ఈ మేరకు స్థానికులు అధికారులకు సమాచారమిచ్చారు. ఈ ఘటనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రాధాకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడి కోసం గాలిస్తున్నట్లు ఎస్సై కోటయ్య తెలిపారు.

మద్యం కలిగి ఉన్న ఇద్దరి బైండోవర్

ఈపూరు: ఈపూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అనధికారికంగా మద్యం కలిగి ఉన్నారనే ఆరోపణలతో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలో ఊడిజర్ల, వనికుంటకు చెందిన వారిని ఈపూరు తహసీల్దారు కార్యాలయంలో బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు.

LIC భారతీయ జీవన్ బీమా నిగమ్ LIFE INSURANCE CORPORATION OF INDIA
70వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఖాతాదారులకు, వారి కుటుంబసభ్యులకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ...
ప్రగతిపథంలో ముందుకు సాగుతున్న భారతీ జీవిత బీమా సంస్థ
70 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
మహంకాళి అర్జునరావు
మెంబర్ ఆఫ్ ది జోనల్ మేనేజర్స్ క్లబ్ ఫర్ ఏజంట్
రవీంద్రనగర్, కోటప్పకొండ రోడ్, నరసరావుపేట.
సెల్: 99852 71067

సత్తెనపల్లి

•సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

చెత్తకు నిప్పు.. పర్యావరణానికి ముప్పు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: పెదకూరపాడు డంపింగ్‌యార్డులో వ్యర్థాలు పేరుకుపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు తడి, పొడిచెత్త కుళ్లి దుర్వాసన వస్తోంది. పది సంవత్సరాల క్రితం నిర్మించిన డంపింగ్‌యార్డు ఆవరణలో మేజర్ పంచాయతీలో సేకరించిన చెత్తను సిబ్బంది పడేస్తున్నారు. ఆకతాయిలు చెత్తకు నిప్పు పెడుతుండటంతో పెదకూరపాడు-పాటిబండ్ల మార్గంలోని సమీప పంట పొలాల్లో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తకు నిప్పుపెట్టకుండా చూడాలని కోరుతున్నారు.

కాలనీ అన్నారు.. కంపచెట్లు పెంచారు!

పెదకూరపాడు, న్యూస్‌టుడే: జగనన్న కాలనీలో తమ ప్రభుత్వం పేదలకు స్థలాలు ఇవ్వడమే కాదు.. ఉళ్లనే నిర్మిస్తామని గత ప్రభుత్వంలో వైకాపా నాయకులు ఊదరగొట్టారు. పెదకూరపాడు-పాటిబండ్ల మార్గంలో వంద మంది ముస్లింలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారు. గ్రామానికి దూరంగా, లోతట్టు ప్రాంతంలో పట్టాలు ఇచ్చారని లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోలేదు. ఆ కాలనీలో కంపచెట్లు ఏపుగా పెరిగి చిన్నపాటి అడవిని తలపిస్తోంది. విషసర్పాలు తిరుగుతున్నాయని, పంట పొలాలకు రాకపోకలు సాగించేందుకు భయమేస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రాంతాల వారీగా అభివృద్ధికి ప్రాధాన్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ప్రాంతాల వారీగా అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించి జాతికి అంకితం చేశారన్నారు. ఉత్తరాంధ్రలో భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు 1995 సెప్టెంబర్ ఒకటిన తొలిసారి ప్రమాణ స్వీకారం చేశారని, 2013 సెప్టెంబర్ 1న చంద్రబాబు ఆత్మగౌరవ యాత్ర నియోజకవర్గంలోని పొందుగల నుంచి ప్రారంభించారని గుర్తుచేశారు. పిడుగురాళ్ల పట్టణానికి తాగునీరు అందించే ప్రాజెక్టు పనులకు ఈనెల 4న శంకుస్థాపన చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.13వేల కోట్లు మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేశారని, అందులో పిడుగురాళ్లకు రూ.26 కోట్లు ఉన్నాయన్నారు. వైకాపా నాయకుల భూ అక్రమాలపై విచారణ జరుగుతోందన్నారు. షేక్ బాబావలి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ తురకా వీరస్వామి, పిల్లి చెన్నారావు, జె.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

ప్రసవాల సంఖ్య పెంచాలి

మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి రత్నమన్మోహన్

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు తక్కువ జరుగుతున్నాయని, వాటి సంఖ్యను పెంచాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రత్నమన్మోహన్ అన్నారు. సోమవారం మండలంలోని కరాలపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. వైద్య సేవలను వైద్యాధికారి ప్రవీన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి నిత్యం ఎంత మంది రోగులు వస్తున్నారో ఆరాతీశారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యకేంద్రానికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు.

నోటరీగా న్యాయవాది అనిల్‌కుమార్

అచ్చంపేట, క్రోసూరు (న్యూస్‌టుడే): మండలంలోని కస్తల గ్రామానికి చెందిన న్యాయవాది మేదర అనిల్‌కుమార్ నోటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యదర్శి సాయికుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. క్రోసూరు కేంద్రంగా నోటరీగా ఐదేళ్లపాటు కొనసాగుతారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు అనిల్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయనను సత్తెనపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు బాబూరావు, కోటయ్య, రవికుమార్ తదితరులు సోమవారం అభినందించారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

మాచర్ల పట్టణం: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్సై స్వర్ణలత అన్నారు. సోమవారం పట్టణంలోని రింగురోడ్డు సెంటర్లో వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాలను వేగంగా నడిపి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని, డ్రైవింగ్ లైసెన్సు, వాహన ధ్రువపత్రాలు తప్పనిసరిగా చూపించాలన్నారు. వాహన చోదకులకు పరీక్షలు చేశారు.

ప్రయాణికులకు ఇబ్బందుల్లేకుండా చూడండి

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: మాచర్ల డిపో పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుక్కముడి ప్రసాద్ కోరారు. సోమవారం డిపో మేనేజరు సుచరిత మార్గరెట్‌కు వినతిపత్రం అందజేశారు. నిర్ణయించిన ప్రాంతాల్లో బస్సులు ఆపడం లేదని, సమయపాలన పాటించడం లేదని, ప్రయాణికులతో సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. జి అప్పారావు, కె.జ్యోతి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : ? పట్టణంలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి వద్ద నాలుగు రోడ్ల కూడలిలో చెత్త, వ్యర్థాల కుప్పలు ఉన్నాయి. చెత్త కుప్పలతో స్థానికులు, వ్యాపారులు ఇబ్బందిపడుతున్నారు. చెత్త, వ్యర్థాల కుప్పలు తొలగించడంతోపాటు డస్ట్‌బిన్‌ను అక్కడ ఏర్పాటు చేయాలి.- **స్థానికులు, ఏడోవార్డు.** ✔ చెత్త, వ్యర్థాలు తొలగించి రోడ్డును పరిశుభ్రంగా మారుస్తాం. డస్ట్‌బిన్ ఏర్పాటు అంశం పరిశీలిస్తాం - **విజయసారథి, శానిటరి ఇన్‌స్పెక్టర్.**

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: ? బూదవాడలో వీధిలైట్లు వెలగడంలేదు. రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి లైట్లు ఏర్పాటు చేయాలి. - **స్థానికులు** ✔ సమస్యను పంచాయతీ కార్యదర్శి సంగీతరావు దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా వెంటనే వీధిలైట్లను ఏర్పాటు చేయించారు.

వెలగని దీపాలు.. వీధుల్లో చీకట్లు

సత్తెనపల్లి, రాజుపాలెం, రఘురామ్‌నగర్, న్యూస్‌టుడే: ముప్పాళ్ల మండలంలోని మాదల ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగట్లేదు. పంచాయతీ సిబ్బందికి పలుమార్లు చెప్పినా పట్టించుకోవట్లేదు. ఇదే మండలంలోని చాగంటివారిపాలెం ఎస్సీ కాలనీలోనూ వీధి దీపాలు వెలగట్లేదు. ముప్పాళ్లలోని ప్రధాన రహదారి వెంట అదే పరిస్థితి. రాజుపాలెం మండలంలోని రెడ్డిగూడెం ఎస్సీ కాలనీలో వీధి దీపాల సమస్య ఉంది. బెల్లంకొండ మండలంలోని ఎమ్మాజీగూడెం, వెంకటాయపాలెం, నందిరాజుపాలెం, కొత్తపాలెం గ్రామాల్లో వీధి దీపాల సమస్య తీవ్రంగా ఉన్నా క్షేత్రస్థాయి సిబ్బంది పట్టించుకోవట్లేదు. సత్తెనపల్లి, పెదకూరపాడు, గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లోని గ్రామ పంచాయతీల్లో వీధి దీపాల నిర్వహణ చాలాచోట్ల మెరుగ్గా లేదు. వీధి దీపం పాడైపోయి వెలగాలంటే రోజుల తరబడి వేచిచూడాల్సి వస్తోంది. గాలి వీచినా, వర్షం కురిసినా వీధి దీపాలు పాడైపోతున్నాయి. లోవోల్టేజీ సమస్య ప్రధానంగా వేధిస్తోంది.

మాదల ఎస్సీ కాలనీలో..

ఐవీఆర్ఎస్ సర్వేలో అసంతృప్తి

గత తెదేపా ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన ఎల్ఈడీ దీపాల నిర్వహణను వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో అవి చాలావరకు పాడయ్యాయి. మళ్లీ వాటిని పునరుద్ధరించి ఎల్ఈడీ వెలుగులు గ్రామాల్లో ఉండేలా చేయాలని భావించి గ్రామ పంచాయతీల్లో ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా సర్వే చేయిస్తోంది. గ్రామాల్లో ఆన్ అండ్ ఆఫ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో పగలు వెలుగుతున్నాయి. అవసరమైన చోట వెలగకపోవడం ఒక సమస్య అయితే.. అవసరంలేని సమయంలో వెలుగుతున్నా వెలగడం మరో సమస్యగా ఉంది. మండలానికి నాలుగైదు గ్రామాల్లోని కాలనీల్లో వీధి దీపాల నిర్వహణ బాగో లేక చీకట్లు ఉంటున్నాయి. ఐవీఆర్ఎస్‌లో వీధి దీపాల నిర్వహణ బాగో లేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మేమున్నాం. మీకు తోడుగా'కు కూడా వీధి దీపాలు వెలగట్లేదని, చీకట్లో ఇబ్బందిపడుతున్నామని ఎక్కువమంది చెబుతున్నారు. అధికారుల దృష్టికి సమస్యల్ని తీసుకెళ్తే కొన్నింటిని పరిష్కరిస్తున్నారు. గ్రామ పంచాయతీ, విద్యుత్ శాఖ ఉద్యోగుల మధ్య సమన్వయ లోపం కూడా వీధి దీపాల సమస్యలు ఎక్కువ అయ్యేందుకు కారణమవుతుంది. వీధి దీపం వెలగకుంటే వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలి. సాంకేతిక సమస్యలైతే విద్యుత్ శాఖ సహకారం తీసుకోవాలి. అయినా జరగట్లేదు. వీధి దీపం వెలగట్లేదని ఫోన్లు వస్తే ఆ చూద్దాం.. చేద్దాం లే అన్నట్లుగా క్షేత్రస్థాయి ఉద్యోగులు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. గ్రామాల్లో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటామని పంచాయతీ, విద్యుత్తుశాఖ అధికారులు చెప్పారు.

అంకితభావంతో పనిచేసే అధికారులకు గుర్తింపు

ఆనంద్‌కుమార్ దంపతులను సత్కరిస్తున్న ఉద్యోగులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: అంకితభావంతో పనిచేసే అధికారులకు చిరకాల గుర్తింపు ఉంటుందని విజయవాడ నగరపాలకసంస్థ జోనల్ మేనేజర్ షమ్మి, చిలకలూరిపేట, అద్దంకి, గురజాల మున్సిపల్ కమిషనర్లు హరిబాబు, రవీంద్ర, శివన్నారాయణ, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దరువూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని రఘురామ్‌నగర్‌లో సోమవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ నంబూరి ఆనంద్‌కుమార్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఆనంద్‌కుమార్, శాంతకుమారి దంపతులను అతిథులు, మున్సిపల్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు సత్కరించారు. ✦ ఆయన పదవీవిరమణతో పురపాలక శాఖ సంఘ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా డీఈ మధుసూదనరావును నియమించారు. నూతన కమిషనర్ నియామకం జరిగే వరకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఏపీ ఆర్‌డీసీ ప్రిన్సిపల్ ఎన్.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పరిసరాల సుందరీకరణ కోసం మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కృష్ణారావు, అధ్యాపకులు వల్లినాథ్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, పీవీ రమణ, ఎ.శ్రీనివాసరావు, పీడీ రామకృష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

కారంపూడి, వెల్దుర్తి, న్యూస్‌టుడే: మూడు జిల్లాల ప్రజల స్వప్నాన్ని వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సాకారం చేశారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చినగార్లపాడు ఉన్నత పాఠశాలలో రూ.92 లక్షలతో నిర్మించిన 6 అదనపు గదులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో రూ.36 లక్షలతో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. సురేష్‌యాదవ్, అంజయ్య, పుల్లయ్య, శ్రీనివాసరావు, రామ్, శేషగిరిరావు, మస్తాన్‌జానీ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ✦ గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. వెల్దుర్తి మండలం చినపర్లపాయతండాలో రూ.32 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రామాజిరెడ్డి, శివారెడ్డి, గుర్వారెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాసరావు, రవీంద్రనాయక్, బాలూనాయక్, ధనుంజయనాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మాచర్లలో మంత్రి గొట్టిపాటి పర్యటన

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు కీలకమైన మంచినీటి సరఫరా పథకానికి మంగళవారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు శంకుస్థాపన చేయనున్నారు. బుగ్గవాగు రిజర్వాయర్ నుంచి మాచర్ల పట్టణానికి పైపులైను ద్వారా నీళ్లు తరలించి ఇంటింటికీ సరఫరా చేయనున్నారు. అమృత్ పథకం కింద ఈప్రాజెక్టును రూ.153.47 కోట్లతో చేపట్టనున్నారు. ఏడాదిలో నిర్మాణ పనులు పూర్తిచేసి పట్టణ ప్రజలకు తాగునీరు అందించనున్నారు. మంత్రి గొట్టిపాటి పలు ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ కళాశాలల్లో వందశాతం ఉత్తీర్ణ సాధించేలా కృషిచేయాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ సంయుక్త సంచాలకులు జె.పద్మ అన్నారు. గురజాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సోమవారం ఆమె సందర్శించారు. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య పెరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం పెంచేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ రవి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు కూరగాయలు పంపిణీ

సత్తెనపల్లి: సామాజిక సేవకుడు గంజి వీరాస్వామి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని పణిదం చేనేత సొసైటీ కాలనీలో పేద కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేశారు. సేవా సంస్థల బాధ్యులు శ్రీనివాసరావు, కుమారి పాల్గొన్నారు.

48 మందికి ఉద్యోగాలు

ఎంపికైన వారితో కంపెనీల ప్రతినిధులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 48 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు జిల్లా అధికారి తమ్మాజిరావు తెలిపారు. మొత్తం 145 మంది నిరుద్యోగులైన యువతీ యువకులు హాజరయ్యారని చెప్పారు. ఉద్యోగాలు సాధించిన యువతీయువకులను కళాశాల ప్రిన్సిపల్ ఎం. వెంకట నర్సయ్య అభినందించారు. ఎం.రవీంద్రనాయక్, కిరణ్‌నాయక్, పి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద ఉద్యోగుల సంతకాల సేకరణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని, ఉద్యోగి మృతి చెందితే రూ.50 లక్షల ప్రమాద బీమా కల్పించాలని కోరుతూ ఒప్పంద ఉద్యోగులు సోమవారం సంతకాల సేకరణ చేశారు. అనారోగ్యానికి గురైతే పూర్తి వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

బ్రాహ్మణపల్లి, పిడుగురాళ్ల: బ్రాహ్మణపల్లి సమీపంలోని ప్రభుత్వ వైద్య కళాశాల దగ్గర వైద్యులు, అధ్యాపకుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పెండింగ్ బకాయిలు చెల్లించాలన్నారు.

రచయిత్రి రమాదేవికి సేవా అవార్డులు

రమాదేవిని సత్కరిస్తున్న నిర్వాహకులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : సాహితీ రంగానికి, తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న సేవకుగాను పట్టణానికి చెందిన రచయిత్రి సరికొండ రమాదేవి పలు అవార్డులు అందుకున్నారు. సూరేపల్లి రాములమ్మ ఉమెన్ వెల్ఫేర్ ట్రస్టు ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామమూర్తి జాతీయ అవార్డు, తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవాసంస్థ, ఉషోదయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య సహస్ర కిరణ తేజం అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయా సంస్థలు ఆమెను సత్కరించాయి. రమాదేవిని స్థానిక రచయితలు, కళాసంస్థల బాధ్యులు సోమవారం అభినందించారు.

చదువర్లకు ఓపెన్‌స్కూల్ ఒక వరం

మాట్లాడుతున్న ఓపెన్‌స్కూల్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ సుధాకర్

అమరావతి, న్యూస్‌టుడే: బడిబయట బాలబాలికలకు, గృహిణులకు, ప్రైవేటు ఉద్యోగాలు చేసుకొనే వారికి ఓపెన్ స్కూల్ ఒక వరం లాంటిదని ఓపెన్‌స్కూల్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ సుధాకర్ అన్నారు. సోమవారం అమరావతిలోని శ్రీరామకృష్ణ హైస్కూల్ నందు మండల విద్యాశాఖాధికారి ఎం.శివబాబు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సార్వత్రిక విద్యాపీఠం ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్ చదివే అవకాశాన్ని ఔత్సాహికులకు కల్పించడంలో ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు. జిల్లా కోఆర్డినేటర్ బి.హైమారావు, మునగోడు పాఠశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, శ్రీరామకృష్ణ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని విజయ తదితరులు పాల్గొని మాట్లాడారు. అనంతరం ఓపెన్ స్కూల్ 2026-27 ప్రవేశాల పోస్టర్‌ను ఉపాధ్యాయులు ఆవిష్కరించారు.

ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్‌కు సత్కారం

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: ఉత్తమ సేవా అవార్డు అందుకున్న మాచర్ల ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కేపీచారిని వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. క్లబ్ నిర్వాహకులు మేడం నాగేశ్వరరావు, ఓరుగంటి చెన్నకేశవరావు, బి సత్యనారాయణ, చుండూరు సత్యనారాయణ, జయలక్ష్మి, తిరివీధుల వెంకట నాగేశ్వరరావు, విశ్వనాథుని శివ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రదర్శన

మాచవరం, న్యూస్‌టుడే: త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల జాబితాను అధికారులు సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించారు. మండలంలోని 15 పంచాయతీల పోలింగ్ కేంద్రాల వివరాలను నోటీసు బోర్డులో ప్రదర్శించారు. పిల్లుట్ల పంచాయతీ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ముప్పాళ్ల, న్యూస్‌టుడే : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల తుది పోలింగ్ కేంద్రాల జాబితాలను ప్రచురించినట్లు ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు. ప్రతి పంచాయతీ పరిధిలోని మూడు ముఖ్యమైన ప్రదేశాల్లో కేంద్రాల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచురించినట్లు చెప్పారు. డిప్యూటీ ఎంపీడీవో మణిరాజు, కార్యాలయ ఏవో శ్రీనివాసరావు, సాయిచరణ్ పాల్గొన్నారు.

యానిమేటర్‌పై చర్యలు తీసుకోండి

అచ్చంపేట, న్యూస్‌టుడే: తమను మోసం చేసిన డ్వాక్రా సంఘాల యానిమేటర్ సల్మాపై చర్యలు తీసుకోవాలని, ఆమె కాజేసిన సొమ్మును తమకు ఇప్పించాలని డ్వాక్రా మహిళలు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు టి.హనుమంతరావు, మండల నాయకులు కృష్ణారెడ్డి తదితరులు మాట్లాడుతూ మండల, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవటంతో బాధిత మహిళలతో నిరసన చేపట్టామన్నారు. అచ్చంపేటలోని వివిధ డ్వాక్రా గ్రూపుల నుంచి సల్మా రూ.30 లక్షల వరకు కాజేశారని ప్లకార్డులు ప్రదర్శించారు. చర్యలు తీసుకొంటానని ఇన్‌ఛార్జి ఏపీఎం వెంకటరెడ్డి వారికి హామీ ఇచ్చారు.

34 ఏళ్లపాటు సేవలు అభినందనీయం

రెంటచింతల: మహాత్మాగాంధీ ఆశించిన గ్రామస్వరాజ్యం పంచాయతీ కార్యదర్శుల ద్వారానే సాధ్యమని ఎంపీడీవో స్వరూపారాణి అన్నారు. రెంటాల పంచాయతీ కార్యదర్శిగా 34 ఏళ్లపాటు సేవలందించిన వెంకయ్య పదవీవిరమణ సందర్భంగా సోమవారం ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. తాగునీరు, పారిశుద్ధ్య పనులు సకాలంలో చేయించి ప్రజల మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో సుమంత్‌రెడ్డి, రామకృష్ణ, ప్రభురాజు, ఆయా గ్రామాల నేతలు పాల్గొన్నారు.

ఆర్థిక ప్రగతిపై అవగాహన సదస్సు

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: మాచర్ల నియోజకవర్గంలో ఆర్థిక వృద్ధి ప్రణాళికలు, స్థూల ఉత్పత్తి గణాంకాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి గబ్రూనాయక్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థూల ఉత్పత్తి, స్థూల విలువ జోడింపు, జిల్లా ప్రగతి అంచనాలపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించారు. సహజవనరులు, పర్యాటక అవకాశాలు, వ్యవసాయం, సేవా రంగాల్లోని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ స్పష్టమైన యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, సాంబశివరావు, ఎంపీడీవోలు, వ్యవసాయ ఉద్యానవన, పశుసంవర్ధక, విద్య, వైద్య పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలి

అమరావతి, న్యూస్‌టుడే: మండలంలోని కర్లపూడి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు నాలుగు నెలల వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి. సూరిబాబు సోమవారం పేర్కొన్నారు. అధికారులు వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

వాహన డ్రైవర్లకు జరిమానా

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : ప్రమాదకరంగా ఆటోలు నడిపిన నలుగురు డ్రైవర్లకు స్థానిక సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రూ.2,500 చొప్పున జరిమానా విధించినట్లు సీఐ నాగమల్లేశ్వరరావు సోమవారం తెలిపారు. అలానే మద్యం తాగి వాహనం నడిపిన చోదకుడికి రూ.10 వేలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ పట్టుబడిన ఏడుగురికి తలా రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించినట్లు సీఐ వెల్లడించారు.

వరప్రసాద్‌కు ఎమ్మెల్యే నివాళి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు, తెదేపా నేత పి. వరప్రసాద్ మృతదేహానికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నివాళులర్పించారు. సోమవారం తుమ్మలచెరువు గ్రామానికి వెళ్లి వరప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వి.సర్వేశ్వరరావు, అమీర్‌అలీ, పి.చెన్నారావు, జి.వెంకటేశ్వర్లు, ఎ.గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు. ✦ పట్టణంలోని కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం నేతలు చల్లగుండ్ల సీత, కొంకా రాధ, టి.నిర్మల, అంజమ్మ, జనసేన వీరమహిళ వెంకటరమణ ఎమ్మెల్యేకు రాఖీలు కట్టారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ షేక్ మహబూబ్‌స్సేసా, W/o. భాషా, 5వ లైను, గుంటూరువారి తోట, గుంటూరు వారి సంజాయిషీ పొంది తెలియజేయునది. పెదకూరపాడు(మం), పాటిబండ్ల గ్రామం వాస్తవ్యుడు అయిన లేటు షేక్ జానీ భాషా, S/o. ఇబ్రహీం మా క్లయింటు వద్ద తీసుకున్న ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం, సదరు జానీ భాషా వారసులు అయిన షేక్.జిలేఖ, ఇర్ఫాన్, ఇమ్రాన్ అనువార్లపై దావా నెం.505/2026ను శ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, గుంటూరు నందు మా క్లయింటు దాఖలుచేసి మరియు ఈ క్రింద షెడ్యూల్ ఆస్తిని జప్తును కోరుచూ పిటీషను దాఖలు చేయగా, ప్రస్తుతం దావా పెండింగ్‌లో కలదు. కాని సదరు దావా విషయము పుట్టపరచి పై ప్రతివాదులు ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని విక్రయించుటకు/అన్యాక్రాంతము చేయుచున్నట్లుగా తెలియవచ్చినది. కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా. పై వారలు ఈ క్రింది షెడ్యూలు ఆస్తి గురించి లావాదేవీలు చేసినయెడల పై నెంబరు దావా నందు శ్రీ కోర్టువారి తీర్పునకు లోబడి ఉండునని తెలియచేయటమైనది.

హద్దులు:గుంటూరు డి., ప్రస్తుతం పల్నాడు డి., నరసరావుపేట ఆర్.డి., పెదకూరపాడు సబ్ డి. & మండలం, పాటిబండ్ల గ్రామం డి.నెం.368-2ఎ, దగ్గర డోర్ నెం.5-84/1, లేటు షేక్ జానీ బాషా గారికి చెందిన చ.గ.264లు ఖాళీ నివేశన స్థలంకు హద్దులు:తూర్పు: పఠాన్ ఇస్మాయిల్ గారి ఆస్తి అ.48-6లు,దక్షిణం: షేక్ బాబు గారి ఆస్తి, అ.49లు, పడమర:పంచాయితీ రోడ్డు, అ.48-6లు, ఉత్తరం: పంచాయితీ రోడ్డు,అ.49లు.

దొడ్డా శ్రీనివాస రావు, శ్రీమతి వల్లంశెట్టి సుజని, అడ్వకేట్స్, 2/17 బ్రాడీపేట, గుంటూరు, సెల్: 98491 20408

దారిలో దించుతాననిచెప్పి గొలుసు లాక్కెళ్లాడు

➤ మహిళ అరుపులతో దొంగను పట్టుకున్న స్థానికులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: బస్సు కోసం వేచి ఉన్న మహిళతో మాట కలిపాడు. ద్విచక్ర వాహనంపై కొంతదూరం తీసుకెళ్లి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు లాక్కొని పారిపోవడానికి యత్నించాడు. స్థానికులు దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన సోమవారం పందిటివారిపాలెం అడ్డరోడ్డు సమీపంలో చోటుచేసుకుంది. పెదకూరపాడు మండలం పరస గ్రామానికి చెందిన తాళ్లూరి మరియమ్మ కారంపూడి మండలం పేటసన్నెగండ్లకు వెళ్లటానికి పట్టణంలోని బస్టాప్‌లో ఉన్నారు. తుమ్మకోటకు చెందిన ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై అక్కడకు వచ్చి మరియమ్మతో మాటలు కలిపి.. తాను కారంపూడి వైపు వెళుతున్నానని, పేటసన్నెగండ్ల వద్ద దింపుతానని నమ్మబలికాడు. పందిటివారిపాలెం అడ్డరోడ్డు దగ్గరకు వెళ్లగానే మూత్రవిసర్జనకు వెళ్లాలని చెప్పి బండి ఆపాడు. రోడ్డుపైన నిలబడిన మహిళ మెడలో గొలుసును బలవంతంగా లాక్కొని పారిపోతుండగా మహిళ అరుపులు విని స్థానికులు దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మోహన్ తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

అమరావతి, క్రోసూరు(అచ్చంపేట) న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో క్రోసూరు మండలం బయ్యవరం జడ్పీపాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ శిరసాని శ్రీనివాసరావు(50) సోమవారం మృతిచెందారు. శ్రీనివాసరావు పొలం నుంచి గేదెలు తోలుకొని వస్తున్నారు. అదే సమయంలో అమరావతి నుంచి అచ్చంపేట మండలం పెదపాలెం వైపు తాళ్లూరు సూర్యప్రకాష్ ద్విచక్ర వాహనంపై వేగంగా వస్తూ ఢీకొన్నాడు. తలకు బలమైన గాయమైన శ్రీనివాసరావును అమరావతిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు సంతానం.

క్రైమ్ కార్నర్

గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని తాలుకా సెంటర్‌లో గుంటూరు బస్సులు ఆగేచోట గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం సోమవారం లభ్యమైనట్లు పట్టణ ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. సుమారు 75 ఏళ్ల వయసున్న వృద్ధుడు అనారోగ్య కారణాలతో ఆదివారం రాత్రి నుంచి బస్టాప్‌లో ఉంటున్నారన్నారు. అక్కడే మృతి చెందాడని, ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

బస్సు ఎక్కుతూ జారి పడి వృద్ధురాలికి తీవ్ర గాయాలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : ఆర్టీసీ బస్సు ఎక్కబోయి జారి పడి ప్రయాణికురాలికి తీవ్ర గాయాలైన సంఘటన పట్టణంలోని తాలుకా సెంటర్‌లోని అమరావతి బస్టాండ్‌లో సోమవారం చోటుచేసుకుంది. పెదకూరపాడు మండలంలోని బుచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన వృద్ధురాలు పరుచూరి శివకుమారి తన మనువరాలు నిఖితతో స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చూపించుకునేందుకు వచ్చింది. ఆసుపత్రిలో పని పూర్తయిన తర్వాత ఇద్దరూ ఇంటికి బయలుదేరారు. సత్తెనపల్లి నుంచి అమరావతికి వెళ్లే బస్సులోకి తొలుత నిఖిత ఎక్కింది. కదులుతున్న బస్సులోకి ఎక్కబోతూ శివకుమారి జారి పడింది. బస్సు వెనుక టైరు ఆమె ఎడమ కాలుపై నుంచి వెళ్లడంతో నుజ్జయ్యింది. వెంటనే ఆర్టీసీ బస్సును నిలుపుదల చేసి ఆమెను ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

ప్రమాదంలో యువకుడికి..

రెంటచింతల, న్యూస్‌టుడే : రెంటచింతల-మాచర్ల రహదారిపై సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి గాయాలయ్యాయి. రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొని రాజు(22) యువకుడికి తలకు బలమైన గాయమైంది. అతన్ని 108లో గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రెంటచింతల పోలీసులు కేసు పరిశీలిస్తున్నారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: ఇంటి దారి విషయంలో జరిగిన గొడవలో దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు. మండలంలోని కుందురువారిపాలెం గ్రామానికి చెందిన జగన్‌మోహనరావుకు వెంకటనారాయణలకు మధ్య ఇంటి వద్ద దారి విషయంలో గొడవ జరిగింది. వెంకటనారాయణ దాడి చేయడంతో జగన్‌మోహనరావు చేతికి గాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

(c) eenadu